



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 30-09-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 19 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పూజించిన మెషీన్లను తగలబెట్టడం..
# రైతులను అవమానించడమే



దిల్లీ: నూతనంగా ఏర్పడిన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని ఇండియా గేటు వద్ద ట్రాక్టర్‌ను దహనం చేసిన ఘటనను ప్రధాని మోదీ తప్పుపట్టారు. ఇన్నాళ్లూ పూజించిన మెషీన్లు, పరికరాలకు ఇప్పుడు నిప్పుపెట్టి రైతులను అవమానిస్తున్నారని ఆయన అన్నారు. ఓపెన్ మార్కెట్‌లో రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. మధ్యవర్తులు, దళారులు లాభం పొందే విధంగా ప్రతిపక్షాల చర్యలు ఉన్నాయని మోదీ విమర్శించారు. రైతుల స్వేచ్ఛను వారు హరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లో నామామి గంగే మిషన్ కింద పలు ప్రాజెక్టులను ఇవాళ ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమా వేశాల్లో రైతులు, కార్మికులు, ఆరోగ్యానికి సంబంధించి సంస్కరణలు తీసుకు వచ్చినట్లు మోదీ తెలిపారు.

**నల్లధనానికి గండి..**

తాము తెచ్చిన సంస్కరణలతో కార్మికులు, యువత, మహిళలు, రైతు లు బలోపేతం అవుతారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కానీ కొందరు తమ స్వార్థం కోసం ఎలా ఆ చట్టాలను వ్యతిరేకిస్తున్నారో దేశ ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరికైనా తమ ఉత్పత్తులను అమ్ముకునే హక్కును రైతులకు కల్పించినట్లు ప్రధాని తెలిపారు. రైతులకు తాము హక్కులు కల్పిస్తుంటే.. వాటిని ప్రతిపక్షాలు అడ్డుకుంటు న్నాయని విమర్శించారు. కనీస మద్దతు ధరపై విపక్షాలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రధాని అన్నారు. ప్రతి పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, తమ పంటను ఎక్కడైనా అమ్ముకునే విధంగా రైతుకు స్వేచ్ఛ కల్పిస్తామని ప్రధాని చెప్పారు. అయితే కొందరు ఈ స్వేచ్ఛను తట్టుకోలేకపోతున్నట్లు తెలిపారు. నల్ల ధనం ఆర్జించే వారి ప్రయత్నాలకు గండిపడినట్లు మోదీ ఆరోపించారు.

# 104కి ఫోన్ చేస్తే అరగంటలో బెడ్ వివరాలు చెప్పాలి

- జనవరి నాటికి కరోనా వ్యాక్సిన్ రావొచ్చు
- వచ్చే నెలాఖరున 'జగనన్న తోడు'
- స్పందన కార్యక్రమంపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం సమీక్ష



అమరావతి : కరోనాతో సహజీవనం చేస్తూనే అప్రమత్తంగా ఉండాలని ఏపీ సీఎం జగన్ ప్రజలకు సూచించారు. జనవరి నాటికి కరోనాకు వ్యాక్సిన్ వచ్చే పరిస్థితి కనిపిస్తోందన్నారు. స్పందన కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కరోనా నివారణకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకోవడం పాటు పాటు వివిధ అంశాలపై వారికి సీఎం పలు సూచనలు చేశారు. 104కి ఫోన్ చేస్తే కరోనా పరీక్షలు, ఆస్పత్రుల వివరాలు అందాలని.. ఆ నంబర్‌కు మాక్ కాల్స్ చేసి పనిచేస్తోందా? లేదా? అనే విషయాన్ని అధికారులు తనిఖీ చేయాలని చెప్పారు. 104కి ఫోన్ చేయగానే బెడ్ అందుబాటులో ఉందో లేదో అరగంటలో చెప్పాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద కొవిడ్‌కు ఉచిత వైద్యం అందిస్తున్న రాష్ట్రం మనదేనని వివరించారు. కొవిడ్ ఆస్పత్రుల జాబితాను గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. కొవిడ్ కేర్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఉండాలని సూచించారు. హెూం ఐసోలేషన్‌లో ఉన్నవారికి కిట్లు అందకపోతే జిల్లా కలెక్టర్లు, జేసీలే బాధ్యత వహించాలని సీఎం స్పష్టం చేశారు. కొవిడ్ బాధితులను త్వరగా గుర్తిస్తే మరణాల సంఖ్య తగ్గుతుందని జగన్ చెప్పారు.

**నవంబర్ 2న పాఠశాలల పునఃప్రారంభం**

గ్రామ, వార్డు సచివాలయాలను కలెక్టర్లు, జేసీలు విధిగా తనిఖీ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. అధికారుల పనితీరు పర్యవేక్షణపైనా యాప్ సిద్ధంగా ఉందన్నారు. అక్టోబర్ 2న ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని.. అక్టోబర్ 5న విద్యాకానుక కింద విద్యార్థులకు స్కూల్ కిట్లు అందిస్తామని సీఎం వివరించారు. అక్టోబర్ 5నే పాఠశాలలు తెరవాలని నిర్ణయించినప్పటికీ కరోనా పరిస్థితుల దృష్ట్యా పునఃప్రారంభాన్ని నవంబర్ 2కి వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేశారు. వచ్చేనెలాఖరున జగనన్న తోడు పేరుతో చిరువ్యాపారులకు రుణాలిచ్చే కార్యక్రమం తీసుకొస్తామని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ- సన్నద్ధత, రబీ పంటల సాగు ప్రణాళికతో పాటు వ్యవసాయ సలహా కమిటీల సమావేశాల నిర్వహణపై అధికారులతో సీఎం చర్చించారు. ఖరీఫ్ పంట చేతికొస్తున్నందున అక్టోబర్ 15 నుంచి కలెక్టర్లు, జేసీలు దీనిపై దృష్టిసారించాలని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరలపై అక్టోబర్ 1న వివరాలు వెల్లడిస్తామని.. అక్టోబర్ 5 నాటికి ఆర్బీకేల్లో గిట్టుబాటు ధరల వివరాలు ఉంచాలన్నారు. ప్రతి పంటకు ఈ క్రాపింగ్

తరువాయి 2లో..

# చంద్రబాబుకు ఏపీ డీజీపీ లేఖ



అమరావతి: చిత్తూరు జిల్లాకు చెందిన న్యాయమూర్తి రామకృష్ణ సోదరుడు రామచంద్రపై దాడి కేసుకు సంబంధించి తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ లేఖ రాశారు. చిత్తూరు జిల్లా బి.కొత్తకోటలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, ప్రతాప్‌రెడ్డిని అరెస్టు చేశామని తెలిపారు. ప్రతాప్‌రెడ్డికి పండ్ల వ్యాపారికి మధ్య దారి విషయంలో వాగ్వాదం జరుగుతుండగా వెళ్లిన రామచంద్రపై ప్రతాప్‌రెడ్డి దాడి చేశారని డీజీపీ పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి ఆధారాలు సేకరించామని తెలిపారు.

వైకాపా నేతలు పథకం ప్రకారం దాడి చేశారనే ఆరోపణలు అవాస్తవమని డీజీపీ లేఖలో వివరించారు.




### కోవిడ్ నివారణ చర్యలు, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ పథకం పాఠశాల విద్యాశాఖలో నాడు- నేడు పనుల పురోగతి పై సీఎం సమీక్ష



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం నాడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కోవిడ్ నివారణ చర్యలు, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ పథకం, పాఠశాల విద్యాశాఖ లో నాడు- నేడు పనుల పురోగతి, గ్రామ సచివాలయాల పనితీరు, మెడికల్

తరువాయి 2లో..

## ప్రత్యేక రైళ్లు ఆగే స్టేషన్లు ఇవే..

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక రైళ్ల రాకపోకలు వివరాలను దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. అక్టోబర్ 1 నుంచి అందుబాటులో ఉండే రైళ్ల సర్వీసులు, రైళ్లు నిలిచే స్టేషన్లను ప్రకటించింది. కరోనా వైరస్ కారణంగా రైలు ప్రయాణాలకు భారీ డిమాండ్, ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.

**రైళ్లు ఆగే స్టేషన్లు ఇవే..**

సికింద్రాబాద్-హౌరా, హౌరా-సికింద్రాబాద్ (డైలీ) - పిడుగురాళ్ల, తాడేపల్లిగూడెం, సామర్లకోట సికింద్రాబాద్-గుంటూరు, గుంటూరు-సికింద్రాబాద్(డైలీ)- నంబూరు, పెదకాకాని, కృష్ణా కెనాల్ జంక్షన్, కొండపల్లి (తిరుపతి-నిజామాబాద్, నిజామాబాద్-తిరుపతి)-రేణిగుంట, కోడూరు, రాజాంపేట, ఎర్రగుంట్ల, ముద్దనూర్, తాడిపత్రి, గూటి (హైదరాబాద్-విశాఖ, విశాఖ- హైదరాబాద్)-

తరువాయి 2లో..

# ఓర్వలేకే టీడీపీ దుష్ప్రచారాలు..

### మంత్రి కురసాల కన్నబాబు



విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఓర్వలేకపోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాబు దుష్ప్రచారాలు చేస్తూ ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. "చంద్రబాబు గతంలో కులాన్ని, ఇప్పుడు మతాన్ని ఎంచుకుని రాజకీయాలు చేస్తున్నారు. చిత్తూరులో జరిగిన దాడిని

తరువాయి 2లో..




# రైతు సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




భీమునిపట్నం : భీమిలినియోజకవర్గం, ఆనందపురం మండలం చందక పంచాయితీ జగన్నాధ పురం రోడ్డు పనులకు మంగళవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరియు ఎం.పి ఎం.వి.వి సత్యనారాయణ కేంద్ర నిధులు రూ.3.15 కోట్లతో (ప్రధాన మంత్రి గ్రామీణ సాధక యోజన) నిధులతో నిర్మించనున్న సుమారు 7 కి.మీ తారు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతు సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం ద్యేయం అని చెప్పారు.చందక పంచాయితీ లో సంవత్సర కాలం లో కేంద్ర మరియు రాష్ట్ర నిధులు కలిపి రూ.5.16 కోట్లతో అభివృద్ధి చెయ్యటం జరిగిందనీ. సన్న, చిన్న కారు రైతులను ఆదు కోవటానికి వై యస్ ఆర్ జలకళ పథకం,వర్షాధార రైతులకు ఎంతో ఉపయోగ మని

తరువాయి 2లో..

# గ్రామ సచివాలయంలో కరోనా ఆసుపత్రుల జాబితా

శ్రీకాకుళం : కరోనా ఆసుపత్రుల జాబితా ప్రతి గ్రామ సచివాలయంలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. ఆరోగ్య శ్రీ ఆసుపత్రుల జాబితా సైతం సచివాలయంలో ప్రదర్శించాలని స్పష్టం చేశారు. కరోనా పరీక్షలలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని ఆయన అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరోనా పరీక్షలకు, ఆసుపత్రిలో చేరుటకు హెల్ప్ లైన్ నంబరుగా 104 ను బాగా ప్రాచుర్యం కల్పించాలని అన్నారు. కరోనా చికిత్స ఆసుపత్రుల్లో ఆహారం, పారిశుధ్యం, వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది పనితీరుపై నివేదికలు తరచూ సమర్పించాలని పేర్కొన్నారు. ఇదే విధానం కోవిడ్ కేర్ కేంద్రాల్లో సైతం ఉండాలని ఆయన స్పష్టం చేసారు. హెూమ్ ఐసోలేషన్ లో ఉన్న వారికి ఖచ్చితంగా మెడికల్ కిట్లు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. పిహెచ్సీకి మాప్ చేయాలని, వైద్యుల పర్యవేక్షణ విధిగా ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రాధమిక దశలో కేసులను గుర్తించడం వలన మరణాలు తగ్గుముఖం పట్టాయని ఆయన అన్నారు. ఖరీఫ్ పంట సేకరణకు సంబంధించి రైతు భరోసా కేంద్రాలను సిద్ధం చేయాలని చెప్పారు. ఇ క్రాపింగ్ విధిగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఇ క్రాపింగు ద్వారానే బీమా, పెట్టుబడి సహాయం తదితర సహాయకాలు అందుతాయని అన్నారు. మాన్యుల్ గా ఉండటానికి వీల్లేదని స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతుల నమోదు కార్యక్రమం ముందుగా పూర్తి చేసి జాబితా ప్రదర్శించాలని పేర్కొన్నారు. కనీస గిట్టుబాటు ధరలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గిట్టుబాటు ధరలు విధిగా అందాలని పేర్కొన్నారు. ప్రతీ అంశం రైతులకు లాభదాయకంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. బహుళ సౌకర్యాల కల్పనా కేంద్రం ఏర్పాటుకు రైతు భరోసా కేంద్రం ప్రక్కనే ఒక ఎకరా స్థలాన్ని గుర్తించాలని




తద్వారా నాణ్యత పరిశీలన, కోల్డ్ స్టోరేజ్ తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో రూ.6300 కోట్లను మౌలిక సదుపాయాల కల్పనకు వచ్చే సంవత్సర కాలంలో ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. పంటల సలహా సంఘాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సమగ్రమైన రైతు ప్రయోజన ప్రణాళికలు తయారు కావాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఉపాధి హామీ క్రింద గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వై.యస్.ఆర్ హెల్త్ క్లినిక్ లను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. అంగన్వాడీ, నాడు నేడు, ప్రహరీ గోడలు, సీసీ రోడ్లు, కాలువలు, బల్క్ మిల్క్ కూలింగ్ కేంద్రాలు తదితర పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలని ఆయన చెప్పారు. గ్రామ ఇంజినీరింగ్ సహాయకుల సేవలు



పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని సూచించారు. నవంబరు 2 నుండి పాఠశాలలు ప్రారంభానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అయితే అక్టోబర్ 5వ తేదీన విద్యా కానుకను పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. సచివాలయాల నుండి బియ్యం కార్డు, పింఛను కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు, ఇంటి స్థలం పంపిణీ సేవలు త్వరగా జరగాలని ఆయన చెప్పారు. అక్టోబర్ 2 వ తేదీన ఆర్ఓఎఫ్ఆర్ క్రింద గిరిజనులకు భూములు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎస్పీ అమిత్ బర్దార్, జేసిలు డా.కె.శ్రీనివాసులు, సుమిత్ కుమార్, ఆర్.శ్రీరాములు నాయుడు, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, సిపిఓ ఎం.మోహన్ రావు, సమగ్ర శిక్షా అభియాన్ ఇఇ వెంకట కృష్ణయ్య, జెడ్పి డిప్యూటీ సిఇఓ ప్రభావతి, మార్కెటింగ్ ఎడి బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# 104కి ఫోన్ చేస్తే అరగంటలో బెడ్ వివరాలు చెప్పాలి

పూర్తి చేయాలని.. ఆతర్వాత రైతుల రిజిస్ట్రేషన్ జరగాలని సీఎం ఆదేశించారు. కూపన్లు ఇచ్చి ఫలానా రోజు ధాన్యం సేకరిస్తామని రైతులకు చెప్పాలని స్పష్టం చేశారు. జేసీలు వెంటనే రైతులకు మార్కెటింగ్ సౌకర్యం చూపాలని సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.5లక్షల సాయం**

అనంతరం రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు, పంట, ఆస్తి నష్టంపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. వరదలు, పంట నష్టం ప్రభావంపై కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పంట నష్టం, ఆస్తినష్టంపై త్వరగా అంచనాలు పంపాలని సీఎం ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆర్బీకే స్థాయిలో రైతుల ఎన్యుమరేషన్ ప్రదర్శించాలని సూచించారు. ఇప్పటివరకు వరదల్లో 8 మంది మృతిచెందినట్లు సమాచారం ఉందని.. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల సాయం చెల్లించాలని సీఎం ఆదేశించారు.

# ఓర్వలేకే టీడీపీ దుష్ప్రచారాలు..

మంత్రి పెద్దిరెడ్డికి ఆపాదించాలని చూశారు. దాడి చేసింది టీడీపీ కార్యకర్త ప్రతాప్‌రెడ్డి.. బాబు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. తన హయాంలో దేవాలయాలను కూల్చేసింది చంద్రబాబే. ఆలయాలపై దాడుల ఘటనల్లో టీడీపీ వాళ్లే ఉన్నారు. తుని ఘటనలో సైతం చంద్రబాబే నిప్పు పెట్టించి హడావుడి చేశారని'' కన్నబాబు దుయ్యబట్టారు. 2,700 కోట్లతో ఉచిత బోర్లు వేయాలని పథకం ప్రారంభించాం. టీడీపీ పథకాలకు పేర్లు మార్చి వాడుతున్నామని.. యనమల రామకృష్ణుడు అంటున్నారు. టీడీపీ హయాంలో ఒక్క బోర్ అయినా వేశారా? అని కన్నబాబు ప్రశ్నించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని ఆయన మండిపడ్డారు. వరదల వల్ల ప్రకాశం బ్యారేజీ సహా అనేక జలాశయాలు నిండాయని, బాబు అక్రమ నివాసం ముంచేయడానికి మేమే వరదలు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని కన్నబాబు ధ్వజమెత్తారు. నీరు వదలకుండా ఉంచడం కుదరదని చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. వరదపై అప్రమత్తం చేయడానికి నోటీసులు ఇవ్వడం సహజమని మంత్రి కన్నబాబు పేర్కొన్నారు.

**కోవిడ్ నివారణ చర్యలు, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ పథకం పాఠశాల విద్యాశాఖ లో నాడు- నేడు పనుల పురోగతి పై సీఎం సమీక్ష**

కళాశాల ల కోసం స్థలం కేటాయింపు, అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాల పంపిణీ, హౌసింగ్-ఇళ్ల స్థలాల పంపిణీ, వరద సహాయక చర్యల పై సమీక్షించారు. విశాఖపట్నం నుంచి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, జాయింట్ కలెక్టర్ లు, ఎం.వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ బాబు, గోవింద రావు, జీవీఎంసీ కమీషనర్ జి.సృజన, రూరల్ ఎస్పీ కృష్ణా రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ప్రత్యేక రైళ్లు ఆగే స్టేషన్లు ఇవే..

తాడేపల్లిగూడెం, నిడదవోలు,అనపర్తి,సామర్లకోట, పిఠాపురం,అన్నవరం,తుని, నర్సీపట్నం రోడ్, యలమంచిలి,దువ్వాడ

ఇతర జోన్లలో ప్రత్యేక రైళ్లు..

జైపూర్- మైసూర్ (సోమ-బుధ) - కర్నూల్ సిటీ,డోన్,ధర్మవరం

మైసూర్-జైపూర్(గురు-శని)- ధర్మవరం,డోన్,కర్నూల్ సిటీ..

గోరకపూర్ యశ్వంత్ పూర్(సోమ-శని)- ధర్మవరం

యశ్వంత్ పూర్ గోరకపూర్(సోమ-గురు) ధర్మవరం..

ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- చప్రా(సోమ-శని)- గూడూరు

చప్రా-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (సోమ-బుధ)- గూడూరు..

ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ న్యూ ఢిల్లీ డైలీ- గూడూరు,చీరాల,తెనాలి,

న్యూ ఢిల్లీ-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ డైలీ- తెనాలి,చీరాల గూడూరు

# రైతు సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం




అన్నారు. అలాగే భీమిలి నియోజకవర్గం లో పరిశ్రమలకు ఏర్పాటుకు చర్యలు , ఉద్యోగాలు కల్పన కు కృషి చేస్తామన్నారు.

అనంతరంజగన్నాధ పురం గ్రామానికి కల్యాణ మండపం మంజూరు.మహిళలకు స్వయం ఉపాధి కోసం వై.యస్.ఆర్ చేయూత మరియు వై.యస్.ఆ ర్ఆసరా వంటి పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కల్పించారని చెప్పారు..

ఎం.పి ఎం.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంపా ఒక్కొక్క మండలానికి సుమారు 100 సోలార్ ఎల్.ఈ.డి బల్బు లు కేటాయించమని చెప్పారు.. అలాగే భీమిలి నియోజవర్గం ఎం.పి నిధులతో కేటాయించిన అభివృద్ధి పనులకు తమవంతు సహకారాన్ని ఎప్పుడు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల సంబంధిత అధికారులు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలలతో జన్మదిన వేడుకలు




మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 5వ వార్డు టి.డి.పి అధ్యక్షుడు నాగోతి వెంకట సత్యన్నారాయణ 42వ జన్మదినం సందర్భంగా రేవళ్లపాలెంలో రోడ్డులో గల అమ్మఒడి బాలల సంరక్షణ కేంద్రం అలాగే మిథిలాపురి కాలనీ సన్ ప్లవర్ వికలాంగుల ఆశ్రమం,వృద్ధాశ్రమంలో ఉంటున్న వారికి భోజనం సదుపాయం ఏర్పాటు చేసి వారితో కలసి నాగోతి వెంకట సత్యన్నారాయణ, రూపకుమారి దంపతులు జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు అనంతరం వెంకట సత్యన్నారాయణ మాట్లాడుతూ కోవిడ్ ప్రమాదాలను చూస్తూ ఉన్న మనమందరం ఇటువంటి సమయంలో జాగ్రత్తతో ఉండాలని, నా జన్మదినాన్ని అనాధ బాలలు, వికలాంగుల, వృద్ధులు సమక్షంలో బిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొల్లి లక్ష్మణరావు, నాగోతి సూర్యప్రకాష్, కానూరి అచ్యుతరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కణితి రోడ్ లోనే కూరగాయల వ్యాపారానికి అనుమతినివ్వాలి

గాజువాక : కోవిడ్ - 19 కారణంగా ప్రస్తుతం ఆదర్శ గ్రౌండ్ లో కూరగాయల వ్యాపారాలు నిర్వహిస్తున్న మార్కెట్ ను తరలిస్తున్న నేపథ్యంలో గాజువాక కణితి రోడ్ లో కూరగాయల వ్యాపారాలు చేసుకొనేందుకు అనుమతినివ్వాలని గాజువాక మార్కెటింగ్ చిల్లర వర్తకుల సంఘం జీ.వి.ఎం.సీ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం ప్రతినిధులు జీ.వి.ఎం.సీ అధికారులకు వినతి పత్రం అందచేశారు. గాజువాక పెట్రోల్ బంక్ సమీపంలో కూరగాయల వ్యాపారాలు చేసుకోవడం తో ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగుతుందని, అధికారులు వెంటనే స్పందించి కణితి రోడ్ లోని కూరగాయల వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతినివ్వాలని విజ్ఞప్తి చేసారు. అగనంపూడి, సబ్బవరం, అనకాపల్లి, పరవాడ ప్రాంతాలకు చెందిన సుమారు వంద మంది రైతులకు కణితి రోడ్ లో ఉదయం 3 నుంచి 6 గంటల వరకు వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతినివ్వాలని సంఘం ప్రతినిధులు అధికారులకు విజ్ఞప్తి చేసారు. అధికారులకు వినతి పత్రం అందించిన వారిలో గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు ఎం.రామారావు, ఉపాధ్యక్షులు కర్రి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎస్.కె.సలీం, ప్రతినిధులు కె.అప్పారావు, గెడ్డం సత్తి బాబు, సీ.పీ.ఐ నాయకులు అప్పారి విష్ణు మూర్తి తదితరులు ఉన్నారు.

# కువైట్ రాజు కన్నుమూత

కువైట్ సిటీ: కువైట్ రాజు షేక్ సబ అల్ అహ్మద్ కన్నుమూశారు. ఆయన వయస్సు 91 సంవత్సరాలు. రాజు ఇకలేరన్న విషయాన్ని అమీర్ దివాన్ డిప్యూటీ మినిస్టర్ షేక్ అలీ అల్ జర్రా అల్ సబ వెల్లడించారు. వైద్య పరీక్షల నిమిత్తం జులై 18న అమిర్ ఆస్పత్రిలో చేరారని తెలిపారు. అనంతరం ఆయనకు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందన్నారు. జూలై 23న అమెరికా వెళ్లి వైద్య చికిత్స తీసుకున్నారని తెలిపారు. అయితే, ఆయనకు శస్త్ర చికిత్స ఎందుకు జరిగింది? అమెరికాలో వైద్య పరీక్షలకు సంబంధించిన వివరాలను మాత్రం కార్యాలయం వెల్లడించలేదు. అయితే, ఆయన ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి వారసుడిగా షేక్ నవాఫ్ అహ్మద్ అల్ సబ తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టారు.

# రైతు, వ్యవసాయ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి



గాజువాక: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు, వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేసాయి. వామపక్ష పార్టీ ల పిలుపు మేరకు మంగళవారం గాజువాక వంద అడుగుల రోడ్ లో గల అంబేద్కర్ పార్కు లో నిరసన దీక్షలు చేపట్టారు.

నిరసన దీక్షల నుద్దేశించి వామపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు, వ్యవసాయ వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ చట్టాలను అమలు చేస్తూ రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని, లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిరసన దీక్షలో సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జె.స్టాలిన్ , సీ.పీ.ఎం నాయకులు ఎం.రాంబాబు, సీ.పీ.ఐ.ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

ఇంకా ఈ దీక్షలో వామపక్షాలకు చెందిన నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, బి.వెంకట్రావు, టి.సాంబమూర్తి, అప్పారి విష్ణుమూర్తి , కర్రి వెంకటేశ్వరరావు, ఎం.రామా రావు రాజేంద్ర ప్రసాద్, జి.సుబ్బారావు, కె.కిరీటం తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక పోలీస్ స్టేషన్లో ఏసీబీ సోదాలు

## - రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఎస్ఐ సూర్యనారాయణ



గాజువాక: విశాఖ సౌత్ సబ్ డివిజన్ పరిధి గాజువాక పోలీస్ స్టేషన్ లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ దాడులలో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ రూ. 5000 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా బుక్ అయ్యాడు. ఏసిబి డి.ఎస్.పి రంగరాజు నేతృత్వంలో ఈ దాడులు నిర్వహించారు. డి ఎస్ పి రంగరాజు తెలిపిన వివరాల ప్రకారం...... గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో మూలగడ గ్రామానికి చెందిన శివ్వం నరేష్ కుమార్ పట్నాయక్ తన తండ్రి మురళీధర్ తో కలిసి గత నెల 30వ తేదీన మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో నరేష్ కుమార్ పట్నాయక్ తండ్రి మురళీధర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదానికి నరేష్ కుమార్ కారణమంటూ గత ఆగస్టు31న కేసు నమోదు చేసారు. సూరిటీలు తెచ్చుకొని,5000వేలు ఇస్తే 41 ఏ నోటీస్ ఇచ్చి స్టేషన్ బెయిల్ మంజూరు చేస్తామని, పోస్టుమార్టం నివేదికను కూడా ఇస్తామని ఏ ఎస్ ఐ సూర్యనారాయణ డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ డి ఎస్ పి రంగరాజు నేతృత్వంలో సి ఐ లు లక్ష్మణమూర్తి, కిషోర్, రమేష్ లు మాటువేసి పోలీస్ స్టేషన్ లో నరేష్ కుమార్ పట్నాయక్ ఐదు వేల రూపాయలు ఏ ఎస్ ఐ సూర్యనారాయణ కి ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో కేసు నమోదుచేసి, రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అవినీతికి పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎవరైనా లంచం అడిగినట్లు ఉంటె తమకు ఫిర్యాదు చెయ్యాలని, సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేసారు.

## ఇతర పక్షాలతో అక్టోబర్ 4న బహిరంగ సభ

### మెకానికల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు

భీమునిపట్నం: చిట్టివలస జూట్ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కార్మిక సంఘాలు జూట్ మిల్ మేనేజ్మెంట్ చేసుకున్న ఒప్పందం చెల్లదని మెకానికల్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఇతర పక్షాలు తో అక్టోబర్ 4 తారీకు నాడు ఉదయం 10 గంటలకు చిట్టివలస బంతాట మైదానంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక వాడలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మెకానికల్ అండ మెకానికల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ సంకురు భక్త అప్పలనాయుడు, చింతపల్లి అప్పయ్యమ్మ, మాదా బత్తుల పద్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం పై కేసు నమోదు



విశాఖపట్నం : భర్త వేధింపులు తాళలేక వివాహిత అదృశ్యం పై ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. అయ్యింది. ఇందుకు సంబంధించి ఎయిర్పోర్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిపాలెం జ్యోతి నగర్ కు చెందిన చెవిటి లక్ష్మి (3) ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటుంది. ఆమె పెద్ద కుమార్తె పొట్టి వాడ ప్రభ, అల్లుడు అప్పారావుకు ఈఏడాది జూన్ నెల లో పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. నెల రోజుల పాటు బాగానే చూసుకున్నాడు. అప్పటి నుంచి ప్రతిరోజు త్రాగి వచ్చి గొడవ పడేవాడు, మా అమ్మాయిని అసభ్యకరంగా తిట్టేవాడని వివాహిత తల్లి ఫిర్యాదులో పేర్కొంది. ఈనెల 24 న ఉదయం 10 గంటలకు మా చిన్న అమ్మాయి అయిన లలితకు ఫోన్ చేసి రాత్రి నాకు బావకి గొడవ జరిగిందని ఇంట్లో నుంచి వెళ్ళిపోతున్నానని చెపుతూ ఫోన్ పెట్టేసిందన్నారు. వెంటనే మా చిన్నమ్మాయి అల్లుడు ఇంటికి వెళ్లగా అక్కడ ఇంటికి తాళం వేసి ఉండటంతో తిరిగి వచ్చేసిందని తెలిపారు. అప్పటి నుంచి మా అమ్మాయి కోసం పరిసర ప్రాంతాల్లో, బంధువులు అడిగిన ప్రయో జనం లేకపోవటంతో ఎయిర్ పోర్టు జోన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎయిర్ పోర్టు జోన్ ఎస్ఐ సునీత వెల్లడించారు.

### శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



విశాఖపట్నం : భరతమాత దాస్య శృంఖలాల విముక్తికై ప్రాణాలను తృణపాయంగా త్యజించిన 'మహా సమర యోధుడు భగత్‌సింగ్' అని వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు కొనియాడారు. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వికలాంగులకు, వృద్ధులకు, నిరుపేదలకు.. దుప్పట్లు పంపిణీ చేశారు. అల్లుమల్లు సోంబాబు, పోలవరపు అప్పలకొండ, దూడ రాజు, వాసుపల్లి ఉమాదేవి, సుజాత, రత్న, రాణి, భవాని, నాగమణి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## 4 లీటర్ల సారా స్వాధీనం - వ్యక్తి అరెస్ట్

అచ్యుతాపురం : మండలంలో మడుతూరు గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి ని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ జి లక్ష్మణరావు తెలిపారు. దోసూరు సన్యాసిరావు నాటుసారా విక్రయిస్తుండగా తన సిబ్బందితో దాడి చేసి 4 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.

## నిలిచిన బెల్లం అమ్మకాలు

అనకాపల్లి : అనకాపల్లి మార్కెట్‌లో బెల్లం అమ్మకాలు నిలిచిపోయాయి. వర్తకులు, కొలగార్ల మధ్య వివాదం ఏర్పడింది. దీంతో అమ్మకాలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాకపోవడంతో యార్డులో అమ్మకాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం రోజుకు 1,500 నుంచి 2,000 వేల దిమ్మలు మాత్రమే వస్తున్నాయి. కొలగార్లు రొటేషన్ పద్ధతిలో పనిచేస్తామని చెప్పడంతో వివాదం ఏర్పడింది. వర్తకులు మాత్రం పాత విధానమే ఉండాలని అంటున్నారు.

### భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

## ఉత్తర, దక్షిణ, భీమిలి నియోజకవర్గాల సమన్వయ సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఉత్తర, దక్షిణ మరియు భీమిలి నియోజకవర్గాల సమన్వయ సమావేశం జరిగింది. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం. రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి విచ్చేశారు. సోము వీర్రాజు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా భాద్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కోసం పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించారు.

ఈ క్రమంలో ఆయన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఇంఛార్జులను నియమించి వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోను సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశాఖ జిల్లా ఇంచార్జిసురేంద్ర రెడ్డి విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లాలో రెండురోజుల పర్యటన చేసి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో నున్న మండల, వార్డు మరియు ఆ పై స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం జరిపి పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎం.రవీంద్ర మాట్లాడుతూ వార్డు అధ్యక్షులందరిని త్వరగా వార్డు కమిటీలు, పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లను తయారు చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు నిర్మాణం జరిగితే పార్టీ బలోపేతమవుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నారాయణ రావు, ప్రకాష్ రెడ్డి, విజయానంద రెడ్డి, ప్రసాద్, వార్డు అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన

## వ్యవసాయ బిల్లును రద్దు చేయాలి



అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వ్యవసాయ బిల్లును రద్దు చేయాలని సిపిఎం డివిజన్ నాయకులు సిహెచ్ గంగరాజు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త వామపక్షాల పిలుపులో భాగంగా స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం చేసే వ్యవసాయ బిల్లును రద్దు చేయాలన్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి కలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూండ్రపు సోమునాయుడు, శివాజి, సాయి, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### నాటుసారా దుకాణాలపై

## స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు దాడులు

### 30 లీటర్ల నాటుసారా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నాటుసారా

లంకెలపాలెం : జీవీఎంసీ పరిధి లంకెలపాలెం బీసీ కాలనీలో మంగళవారం ఉదయం నాటుసారా దుకాణాలపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో సుమారు 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోగా ఒక మహిళ నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సబ్బవరం ఎక్సైంజ్ శాఖ అధికారులకు అప్పగించారు.

ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ స్థాయి అధికారి అమన్ రావు, మూర్తి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ విద్యార్థుల ప్రతిభ




భీమునిపట్నం: జాతీయ హిందీ పక్షోత్సవాలు సందర్భంగా విశాలాక్షి నగర్ లో హిందీ ప్రచార సభ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల లో స్థానిక ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎస్ ఓ ఎస్ డైరెక్టర్ కొన రవీంద్ర తెలిపారు.

పదమూడు జిల్లాల నుండి 63 మంది విద్యార్థులు పాల్గొనగా మొదటి పది ర్యాంకులలో ఎస్ఓఎస్ కి చెందిన ఎస్ సుమాళిక (తొమ్మిదవ తర గతి), హిందీ దస్తూరి పోటిలో సులేఖనను, జీ భవాని వ్యాస రచన పోటిలో (పన్నెండవ తరగతి) ప్రతిభ కనబరిచారు. వీరిని ఎస్ఓఎస్ డైరెక్టర్ కొన రవీంద్ర, హిందీ ప్రచార సభ కార్య దర్శి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం.శ్రీరాములు వీరిని సత్కరించారు. ఇందులో ఎస్ఓఎస్ సీనియర్ అకాడమిక్ కో వర్కర్ కృష్ణవేణిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన శుభ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, 38వవార్డు జోన్ -3 టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్, 38వ వార్డ్ మహిళా నాయకురాలు బెహరా వెంకటరత్నం ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ ఓబిలు, ఎస్ఎల్ఎఫ్ ప్రెసిడెంట్‌లు, రవణమ్మ, పద్మ, నూరి, సాయి, ఈశ్వరమ్మ, ఎర్నమ్మ, కనకమహాలక్ష్మి, అరుణ, షాజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబాన్ని పోషించే

## కుటుంబపెద్ద కాన్సర్ తో మరణించడం బాధాకరం

### కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు




విశాఖపట్నం : కుటుంబాన్ని పోషించే కుటుంబ పెద్ద కాన్సర్ తో మరణించడం బాధాకరమని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.

అల్లిపురం మార్కెట్ లో నివాసముంటున్న భగవాన్ సాహు కాన్సర్ తో మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కందుల నాగరాజు ముందుకు వచ్చారు. మంగళవారం తన కార్యాలయంలో మృతుని భార్యకు ఆర్థిక సహాయం చేశారు. సదరు కుటుంబానికి ప్రతీ నెలా అవసరమైన రేషన్ అందిస్తానని కందుల తెలిపారు. పేదల కోసమే ట్రస్ట్ స్థాపించానని, ఇప్పటికే చాలామంది పేద వారికి సహాయం చేశానని...

భవిష్యతులో కూడా చేస్తానని కందుల నాగరాజు తెలిపారు. ఆపదలో తమను ఆదుకున్న కందుల నాగరాజు కు సాహూ కుటుంబ సభ్యులు పలువిధాల కృతజ్ఞతలు తెలియజేశారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ



నాతవరం : బీజేపీ-జనసేన సారథ్యంలో రానున్నది మా ప్రభుత్వమేనని బిజెపి ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో మంగళవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు లాలం వెంకటరమణ రావుతో కలిసి జనసేన నాయకులు గుడివాడ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి నిన్న, నేడు, రేపు ఎంతో మందిని చైతన్య పరుస్తుందని, అటువంటి మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో అదృష్టమని ఆయనన్నారు. అంతే కాకుండా బిజెపి పరిపాలనలో దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుంది అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బిజెపి-జనసేన సారథ్యంలో రానున్న రోజుల్లో అధికారం మాదేనని ఆయన అన్నారు. అలాగే ఇతర పార్టీ నాయకులు కూడా చాలామంది బిజెపి లోకి వస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా మొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బిజెపి జాతీయ కార్యదర్శి దగ్గుపాటి పురంధేశ్వరిపై చేసిన కామెంట్స్ పై మాధవి స్పందించి ఆయన పిచ్చెక్కి మాటలు మాట్లాడుతున్నారని, పురందేశ్వరి ప్రతిభ కలిగిన నాయకురాలిని అందుకే ఆవిడకి ఆ పదవి ఇచ్చారని ఆయన అన్నారు. అదే విధంగా అల్లూరి సీతారామరాజు ఆ రోజుల్లో ఆయన చేసిన పోరాటం గురించి కొనియాడారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు గాది శ్రీనివాసరావు, బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బడ్డు వెంకటరజిని, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేరూరి రాయుడు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, బిజెపి ఒబిసి జిల్లా అధ్యక్షులు బంగారు ఎర్రి నాయుడు, మాజీ యువ మోర్చా అధ్యక్షుడు తమరాన శ్రీను, మండల యువమోర్చా అధ్యక్షులు గవిరెడ్డి త్రినాథ్ భారీ ఎత్తున జనసేన బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ హిందీ దివాస్ ముగింపు



భీమునిపట్నం : ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో గత 15 రోజులనుండి జరుగుతున్న 71వ జాతీయ హిందీ దివాస్ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం భీమిలి శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి గత పక్షం రోజులుగా నిర్వహిస్తున్న వ్యాసరచన , వక్తృత్వ, చిత్ర లేఖనం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హిందీ ప్రాధమిక, మాధ్యమిక విభాగాల్లో పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి గంటా నూకరాజు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉండే ప్రతీ ఒక్కరూ హిందీని నేర్చుకోవాలని, జాతీయ భాష అయిన హిందీ ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. దేశంలో ఎక్కువ రాష్ట్రాలు హిందీని మాట్లాడటం వలన హిందీ యొక్క ప్రాముఖ్యత ఉందని గంటా నూకరాజు అన్నారు. ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని, విద్యార్థుల్లో మరియు తల్లిదండ్రులలో హిందీ పట్ల అవగాహన కల్పిస్తున్న ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షు డు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ని అందరూ అభినందించారు.

# విజయభాను సంపాదకీయం

## కష్టం నేర్పిన క్రమశిక్షణ

'మేధో చర్చలు లేదా, హేతుబద్ధత ద్వారా క్రమశిక్షణ రాదు. కష్టకాలంలో మాత్రమే అది అలవడుతుంది' అన్నాడు మహాత్మా గాంధీ. 'స్వాతంత్ర్యం అంటే స్వీయ క్రమశిక్షణ పాటించడం, స్వచ్ఛందంగా చట్టబద్ధ పాలనను ఆమోదించడం' అని కూడా గాంధీ బోధించాడు. 'కరోనా కష్టకాలం'లో వినాయక చవితి పండుగను అత్యంత క్రమశిక్షణతో జరుపుకున్నందుకు తెలంగాణ ప్రజలు అభినందనీయులు. కరోనా సందర్భంగా సామూహిక కార్యక్రమాలు చేపట్టవద్దని, ఇళ్ళలోనే జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి ప్రజలు సానుకూలంగా స్పందించారు, స్వచ్ఛందంగా అమలు చేశారు. ఇది తెలంగాణ సమాజం మనో నిబ్బరతనే కాదు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ద్వైదీభావన లేదనే వాస్తవాన్ని కూడా ఎత్తి చూపుతున్నది.

గణేశ నవరాత్రి ఉత్సవాలు వచ్చాయంటే చాలు భాగ్యనగరంతో సహా తెలంగాణవ్యాప్తంగా ఎంత కోలాహలం ఉంటుంది! ప్రత్యేకించి యువకులు, పిల్లలు సమష్టిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటారు. కానీ ఈ వినాయక చవితినాడు కాలనీలలోనే కాదు, అపార్ట్‌మెంట్‌లలో కూడా పిల్లలు గుమిగూడకుండా జాగ్రత్తలు పాటించారు. స్వాతంత్ర్య సమరంలో ప్రజలలో సమష్టి స్ఫూర్తి రగిలించి కదలిక తేవడానికి గణేశ్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహారాష్ట్రలో ప్రారంభమైన ఈ ఉత్సవాలను అతి సులభంగా తెలంగాణ సమాజం స్వీకరించడానికి కారణం ఇక్కడి ప్రజల స్వభావమే. బతుకమ్మ, దసరా వంటి ఏ పండుగనైనా సామూహికంగా జరుపుకోవడం తెలంగాణ ప్రజల అలవాటు. పండుగల సందర్భంగా ఫలహారాలు ఇచ్చిపుచ్చుకుంటారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొంటారు. కలివిడి సంస్కృతి ఇంత బలంగా నాటుకుపోయిన సమాజం ఇప్పుడున్న క్లిష్ట పరిస్థితిని అర్థం చేసుకొని నిబ్బరంగా ఇంటికే పరిమితమై పండుగ జరుపుకోవడం విశేషమే.

సంస్కృతీ సంప్రదాయాలు నెలకొనడం వెనుక సమాజ అవసరాలు, హేతుబద్ధత ఉంటాయనే అవగాహన ఉన్నప్పుడు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాలనే స్పృహ కూడా ఏర్పడుతుంది. కరోనా ఇంకా మనలను వెంటాడుతూనే ఉన్నది. మనం అవలంబించే స్వీయ క్రమశిక్షణే కరోనాను అంతం చేయగల ఏకైక ఆయుధం. ప్రజలు ఇదే రీతిలో క్రమశిక్షణను పాటిస్తూ ఉంటే కరోనా జాడ లేకుండా పోతుంది.

బతుకమ్మ, దసరా పండుగలు ఎంతో దూరంలో లేవు. తెలంగాణ సమాజమంతా నియమబద్ధంగా ఉండి అతి తొందరగా కరోనా వైరస్‌ను నిర్మూలిద్దామంటూ దీక్ష బూనాలి. బతుకమ్మ, దసరా, దీపావళి మొదలుకొని పండగలన్నీ మళ్ళీ సామూహికంగా మరింత సంబరంగా జరుపుకొనే మంచి రోజులు త్వరలోనే వస్తాయని ఆశిద్దాం.

## యూపీ అత్యాచార ఘటనలో యువతి మృతి

దిల్లీ: ఆమె.. మనిషి రూపంలో కొన్ని మృగాళ్లు తిరుగుతుంటాయని గ్రహించలేకపోయింది. దగ్గర్లోనే తన కుటుంబం ఉండగా తనకేం భయం అనుకుంది. అందుకే ఒంటరిగా తన పని తాను చేసుకుపోయింది. కానీ, మాటువేసిన మృగాళ్ల గురించి తెలుసుకోలేక, తనపై జరగబోయే దాడిని పసిగట్టలేకపోయింది. అందుకే అ నలుగురి కర్కశ వేటలో గాయపడి.. కోలుకోలేక కన్నుమూసింది. ఇదంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ గ్రామంలో ఓ 20 ఏళ్ల యువతికి జరిగిన ఘోర అన్యాయం.

రెండు వారాల క్రితం దిల్లీకి 200 కిలోమీటర్ల దూరంలోని హాథ్రస్ గ్రామంలో ఓ దళిత యువతిపై ఉన్నతవర్గానికి చెందిన నలుగురు వ్యక్తులు ఈ దారుణానికి ఒడిగట్టారు. ఆమెను తీవ్రంగా హింసించి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అది చాలక ఏ మాత్రం జాలి లేకుండా ఆమె నాలుకను కూడా కోశారు. తీవ్రంగా గాయపడిన ఆమె దిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ప్రాణాలు కోల్పోయింది. ఈ దారుణానికి ఒడిగట్టిన వారు ఇప్పుడు జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారు. అది కూడా ప్రజాగ్రహం పెల్లుబికిన తరవాతే పోలీసులు నిందితులను అరెస్టు చేశారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు.

# కబ్జా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

## - సీపీఐ నారాయణ




మధురవాడ : కబ్జాలకు గురవుతున్న కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు. మహా విశాఖ 5 , 6 వార్డుల్లో గల కొమ్మాది సర్వే నెం 154/3 లో 5 ఎకరాలు అలాగే సర్వే నెం 28/2 లో 10 ఎకరాలు ప్రభుత్వ భూములను మంగళవారం నారాయణ నేతృత్వంలో సిపిఐ నాయకులూ పరిశీలించారు.

ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం 154/3లో 5 ఎకరాల భూమి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బినామీ అని ఆరోజే చెప్పమన్నారు. 2017లో టీడీపీ వేసిన సిట్ కి, 2019లో వైసీపీ వేసిన సిట్ కి పిర్యాదు చేశామని ఈరోజు వరకు ఎందుకు స్వాధీనం చేసుకోలేక పోయారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొమ్మాది 28/2 లో 10 ఏకరముల పై కూడా రెండు ప్రభుత్వాలు సిట్ లకి కి పిర్యాదు చేశామని కానీ ఇప్పటివరకు శ్రీనివాస రెడ్డి ని అరెస్ట్ చేసి ఆ భూమిని స్వాధీనం చేసుకోలేక పోతున్నారని ఆరోపించారు. అసలు భూములు కబ్జాలలో కాంగ్రెస్,టీడీపీ,వైసీపీ లు అందరూ సమానమేనని అందరు భాగస్వామ్యం తోనే విలువైన భూములు కాజేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విశాఖ చుట్టుపక్కల ఉన్న విలువైన భూములు కాపాడేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

విశాఖ నగరం చుట్టుపక్కల సుమారు 2 వేల ఏకరాలు అన్యాక్రాంతం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం కబ్జాలకు గురైనా విలువైన భూములు స్వాధీనం చేసుకోకపోతే సీపీఐ తరుపున మేమే ఇళ్ళు లేని పేదప్రజలను సమీకరించి గుడిసెలు వేపించే కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ విమల, వై నందన్న, వి సత్యనారాయణ, జి వేలంగినిరావు, అమర్ టి వి రావు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ సురక్ష నిబంధనలను అంతా పాటించాలి



ములగాడ : కోవిడ్ సురక్ష నిబంధనలను అన్నివర్గాల ప్రజలు పాటించాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల సీనియర్ ప్రోగ్రాం అధికారిణి వై.అనసూయాదేవి కోరారు. మంగళవారం జీవీయంసీ 48వ వార్డు జనతా కాలనీలో పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కోవిడ్-19 సమయంలో పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. వారికి జాతీయ సేవా పథకం వాలంటీర్లు సురక్షవిధానపై అవగాహన కల్గించాలని, వారిని గౌరవంగా చూడాలని అన్నారు. సమావేశంలో పీర్ లీడర్లు ఇందిరాప్రియ, స్వాతి, కోవిడ్-19పై చార్టులు సహాయంతో అవగాహన కల్గించారు. హెచ్‌పిసియల్ కాంట్రక్టు కార్మికులకు హిందీలో నెక్ పర్వీన్, గృహకార్మికులకు సౌజన్య, మాధురి, భవననిర్మాణ కార్మికులకు అనుష ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రకాష్‌నగర్‌లో లావణ్య, బాపూజీ కాలనీలో గాయత్రి, జనతాకాలనీలో శ్రీదేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్ డా.ఎస్.హరనాధ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి, శానిటరీ సూపర్‌వైజర్లు శ్రీనివాస్,త్రినాధ్, పారిశుద్ధ్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.




**27వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి మరియు అధ్యక్షులు నీలాపు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జివియంసి సిబ్బంది సహకారంతో దొండపర్తి గ్రామ వీధుల్లో దోమల నివారణకు (ఫాగ్) చేయించడం జరిగింది.**

## సమకాలీనం

### అప్పుడు-ఇప్పుడు

దేశం- ఎంతముందుకు పోతుందీ
ఒకసారి వెనుకకు చూస్తే;
కాలం-ఎంతవేగం పరుగులు తీస్తుంది
ఒకసారి ముందుకు చూస్తే;
డిగ్రీలు చదవాలంటే,
పట్టాలు పొందాలంటే;
దేశంలో ఏ మూలకోవెళ్ళి చదవాలి
పొయ్యి దగ్గర ఆకుమడిలా
కాలేజీలు వెలిసాయి ...॥దేశం॥
పొయ్యి మీదకు అన్నీ ఉన్నా!
పొయ్యి క్రిందకు కర్రలు లేకున్నా!
పస్తులుండవల్సిందే!
అవి-ఇవి లేకున్నా!
ఆడర్ ఇస్తే ఆహారపదార్థాలు
ఇంటికే వస్తున్నాయి ...॥దేశం॥
చచ్చే వారానికి -వార్త అందేది
ప్రాణం... పోగడ - మనష్యులు రాకడ
చిటికలోనే జరిగిపోతుంది ...॥దేశం॥
నీటి కోసం-ఏటికి
నిండు శూలాలు - దొంతే కూడలతో
పర్లాంగుల దూరం వెళ్లేది
పరుగులు తీస్తూ గంగమ్మ
ఇంటికి వస్తుంది ...॥దేశం॥
అమావాస్య-పౌర్ణమి
విడి-విడిగా కన్పించేవి
సౌర విద్యుత్ వచ్చి
పగలు-రాత్రి తేడా లేకుండా
వెలుగులు -జిలుగులు చేస్తుంది ...॥దేశం॥
లక్షా! కోటి మాట వినడమే తప్పా!
చూసేది లేదు
లక్షా! కోటి-డాలరు-మిలియన్స్
చూస్తున్నారు- గలా గలా ఆడిస్తున్నారు ...॥దేశం॥
నిన్న లేదు- మొన్న పెళ్లైనట్లుంది
అంత వేగంగాతేమిటి?
షష్టిపూర్తి ఏమిటి?
రిటర్నమెంట్ ఏమిటి?
ఏం అనుభవించానని--చ॥చా ...॥దేశం॥

రచన : ఎల్ సిద్ధూ

## పంచాంగం

మాసం : అధిక ఆశ్వయుజ ; తిథి : చతుర్ధశి రా.11.33; పూ.భా.తె.3.31; ఉ.వ.8.34ల 10.18 — బుధవారం 30-09-2020

**మేషం** : మంచి వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం.

**వృషభం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరచరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది.

**మిధునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి.

**కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది.

**సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది.

**ధనుస్సు** : దంపతుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. మీ అంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది.

**మకరం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది.

**కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది.

**మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. సిమెంటు, ఇనుము, కలప వ్యాపారస్తులకు కలసిరాగలదు. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు.

# ఎడ్‌సెట్ పరీక్షకు సర్వం సిద్ధం

**హాజరు కానున్న 15,658 మంది విద్యార్థులు-17 నగరాలలో 50పరీక్ష కేంద్రాలు**

**కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : రాష్ట్ర వ్యాప్తంగా బిఇడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ 2020 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్ తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం సెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆచార్య అర్.శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 నగరాలలో 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9.00 గంటల నుంచి పరీక్ష కేంద్రాల లోనికి విద్యార్థులను అనుమతిస్తామన్నారు.విద్యార్థులు తమవెంట హాల్‌టికెట్, గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుంది. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్క్ ధరించి, శానిటైజర్ ఉపయోగించాలన్నారు.ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షకు అనుమతించేది లేదని స్పష్టంచేశారు.

విభాగాల వారీగా....

ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు మేథమేటిక్స్ మెథడాలజీలో 4658, ఫిజికల్ సైన్స్‌లో 2035, సోషల్ సైన్స్‌లో 4779, బయలాజికల్ సైన్స్‌లో 3321, ఇంగ్లీషు మెథడాలజీలో 865 మంది దరఖాస్తు చేసారన్నారు. ఉర్దూ మీడియంలో 97 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.

పరీక్ష కేంద్రాలు....

రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం, భీమవరం, చిత్తూరు, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నంధ్యాల, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ,విశాఖపట్నం, విజయనగరం నగరాలలో 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఆన్‌లైన్ శిక్షణ తరగతుల పోస్టర్ విడుదల

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : సివిల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహణలో ఈనెల 30 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆన్‌లైన్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఇన్ రిసెలియంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' అంశంపై ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఐఐటి మద్రాసు ఆచార్యులు సి.వి.ఆర్ మూర్తి, ఐఐఎస్‌సి బెంగళూరు ఆచార్యులు ప్రదీప్ మంజుదార్, ఎస్ఇఆర్‌సి చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ పి.హరి క్రిష్ణ, ఆచార్య కె.శ్రీనివాస రావు, ఐఐటి ఇండోర్ నుంచి డాక్టర్ నీలిమ సత్యం, ఐఐఎస్‌సి నుంచి ఆచార్య జి.ఎల్ శివకుమార్ బాబులు ప్రత్యేక ప్రసంగాలు అందిస్తారు. సదస్సు కన్వీనర్‌గా ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. సదస్సుకు 550 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆచార్య సత్యనారాయణ తెలిపారు.

# ఆ ఆలయంలో 400మంది సేవకులకు కరోనా!

భువనేశ్వర్: దేశవ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. అన్‌లాక్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ప్రముఖ దేవాలయాలు కూడా ప్రజల సందర్శనకు సిద్ధమవుతున్నాయి. ఈ సమయంలో ఒడిశాలో ప్రముఖ క్షేత్రం పూరీ జగన్నాథ ఆలయంలో 400మంది సేవకులు కరోనా వైరస్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తాజాగా ఆలయ అధికారులు వెల్లడించారు. పూరీ దేవాలయాన్ని తిరిగి తెరవాలని భక్తుల నుంచి ఒత్తిడి పెరుగుతోన్న సమయంలో తాజా విషయం ఆందోళనకు గురిచేస్తోంది. మార్చి నెల నుంచి ఇక్కడ భక్తుల దర్శనాలను నిలిపివేశారు.

'పూరీ ఆలయంలో ఇప్పటివరకు మొత్తం 404మందికి వైరస్ సోకింది. వీరిలో 351మంది సేవకులు ఉండగా, మరో 53మంది సిబ్బంది ఉన్నారు. వైరస్ బారినపడిన వారిలో ఇప్పటివరకు తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో 16మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు' అని జగన్నాథ ఆలయ పర్యవేక్షణ అధికారి అజయ్ కుమార్ జేనా వెల్లడించారు. వైరస్ సోకిన వారిలో ఎక్కువగా హోం ఐసోలేషన్‌లోనే ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి సమయంలో పూజలు, ఆలయ నిర్వహణకు సిబ్బంది కొరత ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, నిత్యం జరిగే పూజలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయని ఆలయ పర్యవేక్షణాధికారి స్పష్టంచేశారు.

పూరీ రథయాత్ర అనంతరం 822 మంది ఆలయ సిబ్బందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు జరిపించగా కేవలం ఇద్దరికి మాత్రమే వైరస్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. కానీ, తర్వాత ఆలయ సిబ్బందిలో వైరస్ విస్తృతంగా వ్యాపించింది. కేవలం ఒక్కనెల వ్యవధిలోనే 400మందికి సోకింది. ఇదే విషయాన్ని ఒడిశా ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టుకు నివేదించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయంలో భక్తుల సందర్శనకు అనుమతిస్తే మరింత మంది సేవకులు, సిబ్బంది వైరస్ బారినపడే అవకాశాలుంటాయని పేర్కొంది. అయితే, వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా.. కరోనా నిబంధనలను సిబ్బంది తప్పకుండా పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ పర్యవేక్షణ అధికారులు స్పష్టంచేశారు. మరోనెల రోజుల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## మాజీమంత్రి బండారుకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



పరవాడ : మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తిని అధిష్టానం అమలాపురం, కాకినాడ పార్లిమెంట్ అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు వారికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, టీడిపి జడ్పీటీసీ అభ్యర్థి అట్ట సన్యాసి అప్పారావు, మాజీ సర్పంచ్ లు బొడ్డపల్లి అప్పా రావు, గొర్లి కనకారావు, మడక రాజులు నాయుడు, జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ వియ్యపు చిన్నా, మాజీ ఎంపీటీసీ లు సారిపల్లి జోగినాయుడు, యాసరపు కనకరావు, కూండ్రపు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ



విశాఖపట్నం : విశాఖ అర్బన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయి బ్రాహ్మణ నాయకులు అందరూ మంగళవారం విశాఖ జిల్లా కలెక్టర్ గౌరవనీయులు వినయ్ చంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి విశాఖ జిల్లాలో వున్నా సుమారు యాభైవేల మంది నాయి బ్రాహ్మణుల సమస్యలపై మాట్లాడడం జరిగింది. ముందుగా నరవ పైడిరాజు ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాట్లాడుతూ జగనన్న చేదోడు ద్వారా నాయి బ్రాహ్మణులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ పదివేల రూపాయలు కూడా కేవలం షాపు ఓనర్ లకు మాత్రమే చెందుతుంది కానీ చాలా మంది నిరుపేద నాయి బ్రాహ్మణులు విశాఖ అర్బన్ లో అయితే సెలూన్ షాపులో వర్కర్లుగా పనులు చేసుకుంటూ అలాగే హౌస్ సర్వీస్ చేస్తూ విలేజ్ గ్రామాల్లో అయితే బడ్డీ షాపుల్లో మరియు రైతులకు కులవృత్తి చేస్తూ విశాఖ జిల్లాలో సుమారు ముప్పై వేల నాయి బ్రాహ్మణ కుటుంబాలు కులవృత్తి పై జీవనం సాగిస్తున్నారు. వారి కుటుంబాల అందరికీ జగనన్న చేదోడు గ్రామ వాలంటీర్ల ద్వారా అందేటట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా కలెక్టర్ విజయ్ చంద్ దృష్టికి వినతిపత్రం రూపంలో తీసుకెళ్లడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ అతి త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ అధ్యక్షులు చల్లపల్లి అప్పల రాజు, రాష్ట్ర కార్యదర్శి దేవగుప్త రమేష్ అర్బన్ ప్రధాన కార్యదర్శి గని రెడ్డి సన్యాసి రావు యువజన అధ్యక్షులు కోడూరు గణపతిరావు, ఉప్పలపు నరసింహ మూర్తి, వడ్లపూడి ఈశ్వరరావు, కణితి శ్రీనివాసరావు, ఆరిపాక రమణ పాల్గొన్నారు.

## హుకుంపేట లో మన్యం బంద్ విజయవంతం



అనంతగిరి : విశాఖ జిల్లాలోని ఏజెన్సీ హుకుంపేట మండలంలో జీవో నంబర్ 3 పునరుద్ధరణ, చట్టబద్ధత కల్పించాలి,ఏజెన్సీలో 100 శాతం గిరిజనులకే ఉద్యోగాలు ఇవ్వాలని, ఏజెన్సీ గిరిజన డి.ఎస్సి నిర్వహించాలని, మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలు 5 వ షెడ్యూల్ లో చేర్చాలని, పోలవరం ప్రాజెక్ట్ లో నిర్వాసితులైన గిరిజనులకు న్యాయం గిరిజన సంఘం,జీవో నంబర్ 3 సాధన కమిటీ పిలుపు లో భాగంగా నిర్వహించిన బంద్ కు అన్నీ వర్గాల నుండి విశేషంగా ఆదరణ లభించింది,బంద్ విజయ వంతం అయ్యింది. బంద్ లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజన నిరుద్యోగ యువత, సామాన్య గిరిజన ప్రజానీకం, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. వందలాది మంది బంద్ లో పాల్గొని సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణా రావు,వలస నైని లక్ష్మణ్ రావులు, చిన్నారావు మాష్టర్, కాంగ్రెస్ నాయ కులు మల్లేష్ పడాల్, వైకాపా నాయ కులు నైని సత్తిబాబు, టి.సురేష్ కుమార్, సీపీఎం నాయకులు కొండలరావు, సోమన్న, రామారావు, గిరిజన సంఘం నాయ కులు మజ్జి చిట్టిబాబు, వెంకట రమణ, కృష్ణ మూర్తి, బోయిని శంకర్ రావు, రాధ కృష్ణ, కమల్ నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నల్లగొండమ్మతల్లి పండుగ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

నాతవరం : నాతవరం మండలం మాధవనగరం గ్రామ ఇలవెల్పు అయిన శ్రీశ్రీ నల్లగొండమ్మతల్లి పండుగను మంగళవారం భక్తులు భౌతిక దూరం పాటిస్తూ ఘనంగా నిర్వహించారు.

పండుగ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించిన రీజినల్ జాయింట్ డైరెక్టర్ టి.వెంకటేశ్వర రావు



భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ను. మంగళవారం ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ టి.వెంకటేశ్వరరావు సందర్శించి కళాశాల రికార్డులు ను తరగతి గదులు ను మరియు లాబ్ ల ను పరిశీలిం చారు. ఈయన తో పాటు విశాఖపట్టణం జిల్లా డి.వి.ఇ.ఓ పి.సోమరాజు కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమా రాణి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదమైన పార్లమెంట్ బిల్లులను వెనక్కి తీసుకోవాలి

### - సీపీఎం ఆధ్వర్యంలో రైతులు నిరాహారదీక్షలు



దేవరాపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాదకరమైన బిల్లులను వెనక్కి తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన నూతన వ్యవసాయ బిల్లులను, 1955 నిత్యవసర వస్తువులు చట్టంలో మార్పులు, జాతీయ నూతన విద్యవిదానం, విద్యుత్ సంస్కరణలు ముసాయిదా బిల్లుతో పాటు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పగించే ప్రవేటికరణ బిల్లులను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. సీపీఎం, రైతు, గిరిజన ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం దేవరాపల్లి తహ శీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. అనం తరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్.రాజు, చీడికాడ సిపిఎం మండల కార్యదర్శి రొంగలి దేముడు నాయుడు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతులు గొంతు కోసే చట్టాలను తీసుకు వచ్చి వ్యవసాయ రంగం ను కార్పొరేట్ సంస్థలుకు అప్పగించే బిల్లును రద్దు చేయాలన్నారు. వెంటనే కేంద్రం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన ప్రమాదకరమైన బిల్లులను వెనుకకు తీసుకోకపోతే పాలకులు గుత్త ఆధిపత్యం బద్దలు అవ్వక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి తౌడన్నదొర రైతు నాయకులు కర్రి దేముడు, జె. సన్నిబాబు, సిహెచ్. పోతురాజు, కోల్లి కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పొలంబడి



అచ్యుతాపురం : మండలంలో కొండకర్ల, హరిపాలెం, తిమ్మరాజుపేట, పెదపాడు, చీమలాపల్లి గ్రామాలలో వ్యవాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి పి.రంగా చారి క్షేత్ర పరిశీలన చేసి మిత్రపురుగులను, శత్రుపురుగులను గుర్తించి వాటి నిష్పత్తిని అనుసరించి అవసరమైనచో పురుగుల మందులను పిచికారి చేయాలని సూచించారు. వరి పొలాలను పరిశీలించి సుడిదోమ, పొటా షియం లోపాలను గుర్తించి నివారణ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎమ్.ఎన్.మూర్తి, వివిఎ లు అఖిల్, రాజకుమార్, జాస్మిన్, నీరజ, కిరణ్మయి, రాంజీ, విహెచ్ఎలు లోకేష్, వెంకటప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలను ఐటిడిఎలో చేర్చాలని వినతి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

గొలుగొండ : గొలుగొండ మండలం పాతమల్లంపేట ఎల్లవరం పంచాయతీలో ఉన్న గిరిజన గ్రామలను ఐటిడిఎలో కలపాలని కోరుతూ మంగళవారం గొలుగొండ మండల నాయకులు సుర్ల గిరిబాబు, లెక్కల సత్య నారాయణ, గిరిజన సంఘం నాయకులు కశిమి రమణ ఆధ్వర్యంలో పలు గ్రామాల ప్రజలు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ని కలిసి వినతిపత్రం అందించారు. గొలుగొండ మండలంలో 44 గిరిజన గ్రామాలు ఉండగా 30 గ్రామాలకు కలిపి వాటిలో 14 గ్రామాలు ఐటిడిఏ కలపకుండా గ్రామసభ నిర్వహించలేదని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో పలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## పొలాల్లో ఫార్మా వ్యర్థాలు వేస్తున్న ముగ్గురు అరెస్టు



అనకాపల్లి : పంట పొలాల్లో పూర్ణ వ్యర్థాలు వేస్తున్న ముగ్గురు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి శ్రావణి తెలిపారు మంగళవారం స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక పంటపొలాల్లో కంపెనీలకు చెందిన వ్యర్థాలను వేసుకోవడం వల్ల పొలాలు నీళ్ళు కలుషితం అవుతున్నాయి అని ఫిర్యాదు మేరకు విచారణ జరపగా మంగళవారం వ్యర్థాలతో కూడిన ట్యాంకర్ పొలాల్లోకి వ్యర్థాలను విడుదల చేస్తుండగా పట్టుకున్నామని ట్యాంకర్ తో పాటు వాహన యజమాని వెలుగంటి సుబ్రహ్మణ్యం డ్రైవర్ కుర్ర మల్లేశ్వరరావు తో పాటు మధ్యవర్తి గా వ్యవహరిస్తున్న లంకెలపాలెం కి చెందిన ఇక్కుర్తి సాంబశివరావు అదుపులోకి తీసుకొని విచారించగాతీసుకుని విచారించమన్నారు. రాంబిల్లి మండలానికి చెందిన ఒక ఫార్మా కంపెనీకి చెందిన వేదాలు గా వాటిని గుర్తించామని శాంపిల్ కలెక్షన్ కోసం కంపెనీలో ఉన్న శాంపిళ్లను పరిశీలించిన తర్వాత కంపెనీ పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఈ వ్యవహారంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కూడా సమాచారం అందించినట్లు తెలిపారు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు ఈ సమావేశంలో పట్టణ సిఐ భాస్కర్ రావు, ఎస్సై రాము తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ చేయూత పథకం రుణం కింద కిరాణా షాపు ప్రారంభం



గొలుగొండ : గొలుగొండ మండలం రావణాపల్లి గ్రామంలో వైయస్సార్ చేయూత పథకం ద్వారా రుణం మంజూరు చేయడంతో ఏర్పాటు చేసిన కిరాణా షాపును వైసిపి నాయకులు పెద్దిరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు డ్వాక్రా మహిళలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నెలపాలంలో రైతులకు ఎరువులు వాడకంపై శిక్షణ



పరవాడ : పరవాడ మండలము వెన్నలపాలెం గ్రామంలో మంగళవారము అర్ బికే కేంద్రంలో బూసార అరోగ్యపత్రం-భూసార అరోగ్యనిర్వహణ పథకం బాగంగా భూసారపరీక్ష అదారిత వాడకంపై రైతులుకు శిక్షణా కార్యక్రమం చేపేట్టారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ ఎడి శ్రీదేవి పాల్గొని మాట్లడుతూ రైతులుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయఅదికారణి చంద్రావతి, ల్యాబ్ అసిస్టెంట్ జ్యోతి, వరలక్ష్మి, స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు వెన్నల సన్యాశిరావు (భూపతి),బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ సంక్షేమ పథకాలపై ఎంపిడిఓలతో జేసీ-2 అరుణ్‌బాబు వీడియో కాన్ఫరెన్స్



విశాఖపట్నం : మొదటి విడత ఎంపికైన గ్రామాల్లో విజ్ఞయవంతగా నిర్వహిస్తున్న విధానంలో అక్టోబర్ 2 నుండి రెండవ విడత గ్రామాల్లో నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. సోమవారం మనం - మన పరిశుభ్రత ఫేజ్ -2 పై పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు , వ్యవసాయ శాఖా మాత్యులు, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి కమీషనర్ వారి ఆదేశాలు మరియు సూచనలుపై అక్టోబర్ 2 స్టాట్యూటరీ గ్రామసభ కూడా నిర్వహించాలి అందులో భాగంగా మనం మన పరిశుభ్రత కూడా లాంచ్ చేయాలి. స్థానిక శాసన సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులను తప్పనిసరిగా ఆహ్వానించాలని పేర్కొన్నారు. శాసన సభ్యుల వీలును బట్టి గ్రామాల్లో లాంచింగ్ అక్టోబర్ 2 నుండి 5 వరకు నిర్వహించుకోవచ్చునని, ప్రజల భాగస్వామ్యం ముఖ్యం అందుకు విస్తృత ఐఇసి కార్యక్రమాలు నిర్వహించాలి , ఆడియో సందేశాలు , మైక్ ద్వారా ప్రచారం, డోర్-డోర్ ప్రచారం తప్పనిసరిగా నిర్వహిస్తూ మనం మన పరిశుభ్రత ఆశయాలు లక్ష్యాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. కొవిడ్ పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువ శాతం ఇళ్ల వద్ద ఉంటున్న ఈ తరుణం గ్రామాల్లో పారిశుధ్యం పై వారికీ విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారిలో ప్రవర్తనా పరమైన మార్పు తీసుకు రావడానికి దోహద పడుతుందని, ఇదే మంచి తరుణం ఇపుడు ఇది సాధించకుంటే మరెప్పుడూ సాధించడం కష్టతరం గ్రామంలో 100% కుటుంబాలనుండి వేరు చేసిన పొడి, తడి చెత్త సేకరణ ప్రధాన లక్ష్యం రోజుకు 2 విరాళం వసూలు రెండవ అంశం, తొలుత ప్రజలకు ఈ కార్యక్రమం లక్ష్యాలు అంటే గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం, అంటువ్యాదులు, దోమలు, ఈగలు ద్వారా వ్యాప్తి జరిగే సీజనల్ వ్యాధులు నివారించడం తద్వారా ప్రజల ఆరోగ్యం కు భద్రత అనే అంశం బోధ పడేలా గ్రామంలోని నేతలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు , డ్వాక్రా సంఘాలు వారు , ఉపాధిహామీ లేబర్ గ్రూపులు వారు సంయుక్తంగా కృషి చేయాలని వివరించారు.

గ్రామంలో కనీసం 75% మంది ఈ కార్యక్రమంలో నిమగ్నం అయితే మన లక్ష్యం కొంత వరకు నెరవేరినట్లే మిగిలిన వారు త్వరలో ఈ కార్యక్రమం పట్ల ఆకర్షితులు అవడం తధ్యమని, ప్రతి కార్యక్రమానికి ప్రజల్లో విభిన్న అభిప్రాయాలూ ఉండటం సహజం అయితే మనం మన ప్రయత్నాలు ద్వారా వారిలో సకారాత్మక మార్పు తీసుకు రావాలన్నారు. ఇది కొంచెం కష్టమే అయితే ఇలాంటివి సాధించడానికి ఉద్యోగ వ్యవస్థ ఉద్యోగులు ఉన్నారని, ఓర్పుగా ప్రయత్నిస్తే తప్పక సాధించగలమని తెలిపారు. గ్రామాల్లో సేకరించే తడి చెత్త ను పేడ, వాన పాములు వినియోగించి వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి ఇందుకు గ్రామంలో నిర్మించిన సంపద కేంద్రాలు ను పూర్తి స్థాయిలో ఉపయోగించాలని, గ్రామంలో తయారు చేసిన వర్మీ కంపోస్ట్ రైతులకు సరఫరా అయ్యేలా గ్రామాల్లో గౌరవ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు సహకారం అందిస్తాయని చెప్పారు. మనం మన పరిశుభ్రత కార్యక్రమం లక్ష్యాలు రైతులకు వివరించడానికి రైతు భరోసా కేంద్రాల తో సమన్వయము చేసుకోవాలని, మనం మన పరిశుభ్రత ఫేజ్ -2 గ్రామాల్లో కార్యక్రమం ప్రచారం ఇతర అవగాహనా కార్యక్రమాలు నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం 30 వేల రూపాయలు విడుదల చేస్తోంది ఇందులో 15 వేలు స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ నుండి మరో 15 వేలు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నుండి సమకూర్చడం జరుగుతోందన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత వెల్లి విరిసేలా అదేవిధంగా అన్ని గ్రామాలు సాధ్యమైనంత త్వరలో ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా రూపు దిద్దుకునే లక్ష్యం తో మనం మన పరిశుభ్రత గ్రామాల్లో మన కార్యాచరణ ఉండాలని, ఫేజ్ - 1 లో సాధిస్తున్న విజయాల అనుభవాలను ఫేజ్ - 2 గ్రామాల్లో అన్వయించుకుంటూ పరిశుభ్ర గ్రామాలు - ప్రగతికి రహదారులు అనే లక్ష్యంతో మొక్కవోని దీక్ష తో సమిష్టి కృషి , ప్రజలు భాగస్వాయ్యంతో లక్ష్యం నెరవేరే దిశలో అందరూ అంకిత భావంతో పనిచేయాలి. వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ భీమ, జగనన్న తోడు పథకాలపైన ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జెసి-3 గోవిందరావు, పిడి డిఆర్డిఎ విశ్వేశ్వరరావు, మెప్మా పిడి సరోజని, యుజిడి పిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- డిఎస్పి కె.శ్రావణి**



దేవరాపల్లి : ప్రజా సేవ కోసం పోలీసులు పని చేస్తున్నారని వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి డి ఎస్ పి కె. శ్రావణి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి ఏపి పోలీస్ సేవా యాప్ ను ప్రారంభించారని అందులో 87 సేవలకు అవసరమైన వివరాలు ఉన్నా యన్నారు.

ఈ సేవలు ప్రజలందరికి ఉపయోగకరంగా ఉంటా యన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ ఎల్ హెచ్ ఎం ఎస్ సేవలపై అవగాహన చేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. నాటుసారా, బెల్ట్ షాపులు నిర్వహిస్తే రిమాండ్ ఉంటుందన్నారు. పలు సార్లు పట్టుబడితే 8 సంవత్సరాలు జైలు శిక్ష తప్పదన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పని తీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈమె వెంట సిఐ కె.ఈశ్వరరావు, స్థానిక ఎస్ఐ పి.నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ రౌతులపూడి మండల సమావేశం



రౌతులపూడి : తూ.గో.జిల్లా రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామంలో గంటా.గోపి,ఆంద్ర.ప్రసాద్ ఆధ్వర్యంలో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మండల కార్యవర్గ సమావేశం మంగళవారం గంటా.రాజ్ కుమార్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదిలం.బెన్నబాబు,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్.ఆశిక్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కొంత మంది సభ్యులు అసోసియేషన్ యొక్క నియమ నిబంధనలకు ఆకర్షితులై అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా గంటా.గోపి మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,మండలంలోని సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటేశ్వరరావు,గంటా.రాజ్ కుమార్,కె.రాజు,కె.ఆనంద్ కుమార్, వి.శివ పార్వతి,పి.సోని,నాని తదితరులు హాజరైనారు.

# కొయ్యూరులో మన్యం బంద్ సంపూర్ణం




బంద్ చేపడుతున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో మన్యం బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. రవాణా వ్యవస్థ ఆగిపోయింది. ఈ సందర్భంగా గిరిజన జేఏసి నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో 1/70 యాక్ట్ పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. జిఒ నెంబరు 3ని పార్లమెంట్‌లో చట్టబద్దతకు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్డ్ ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. గిరిజన డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఆదివాసులకు వంద శాతం ఉద్యోగ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని, నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో కలపాలని, పోలవరం నిర్వాసితులకు పూర్తి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో...

గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.సన్యాసిరావు, ఎన్.పాపారావు, డి.ప్రసాద్, శ్రీరాములు, గిరిజన సంఘం నాయకులు ఎస్.సూరిబాబు, లక్ష్మణరావు, చిన్నారావు, సీదరి సన్యాసిరావు, నర్సి పాపారావు, సూరిబాబు, గొకిరే చిన్నారావు, గూడెంలక్ష్మణతో పాటు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సబ్బివానిపేట లో రోడ్డు, డ్రైన్ శాశ్వత పరిష్కారం



భీమునిపట్నం : రాష్ట్ర మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు చొరవతోసబ్బివాని పేట రోడ్డు సమస్య కి శాశ్వత పరిష్కా రమైనది.జీవి ఎంసి రెండవ వార్డు సబ్బివాని పేట లో రోడ్, డ్రైన్ లేక స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారు.కొద్ది రోజుల క్రితం 2వ వార్డు వైసీపీ అభ్యర్థిని శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి కి తెలియజే సారు వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ దృష్టి కి తీసుకెళ్లడం ఆయన వెంటనే స్పందించి 19 లక్షల రూపాయలు మంజూరు చేశారు. మంగళవారం పనులకు సంస్థాపన చేశారు. డ్రైన్ సమస్య శాశ్వత పరిష్కారం చూపించినందుకు స్థానిక ప్రజలందరూ మంత్రి అవంతి శ్రీనివాస్ కి అలాగే 2వ వార్డు అభ్యర్థిని శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి లకి. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిల్ల భాస్కర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు కంచుబోయిన వెంకట్రావు, సరగడ నాగి రెడ్డి, జగన్నాథ యల్లాజి, చిల్ల సూర్య నారాయణ, దుక్క సురేష్ స్థానిక నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ బంద్ ప్రశాంతం

# బంద్‌కు సహకరించిన వారందరకూ ధన్యవాదములు



**గిరిజన సంఘం నాయకులు మొస్యా**

గిరిజన సంఘం నాయకులు సర్ది చెప్పారు పర్యాటకులు ఇబ్బందులు పడినా విషయం అర్థం చేసుకొని బంద్ కు సహకరించారు.

జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ చట్టబద్ధత కు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలి.9వ షెడ్యూల్లో చేర్చుటకు పార్లమెంటులో తీర్మానం చేయాలి.గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి నాన్ షెడ్యూల్ లో ఉన్న గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలి పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయి పునరావాసం కల్పించాలి.

అనంతగిరి : అనంతగిరి మండలంలో ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ పంచాయతీలో చిలకలగెడ్డ గ్రామంలో ఉదయం ఆరు గంటల నుంచి మన్యం బంద్ కు పిలుపు మేరకు గిరిజన సంఘం నాయకులు ప్రారంభించారు వాహనాల రాకపోకలు నిలుపుదల చేశారు. కిరాణా షాపులు, కాఫీ హెటల్లు మూత పడ్డాయి.పర్యాటకుల వాహనాలు నిలిచిపోయాయి పర్యాటకులకు

పోడు భూమి సాగు చేస్తున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని నినాదాలతో, శెట్టి గంగాధరస్వామి గిరిజన సంఘం నాయకుడు మొస్యా జేఏసీ నాయకులు జీవో నంబర్ 3 సాధన కమిటీ, సిపిఎం నాయకులు, సిపిఐ, తెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు ఆధ్వర్యంలో మన్యం బంద్ కార్యక్రమం జరిపారు.

# వైయస్సార్ వ్యవసాయ ఉచిత విద్యుత్ పోస్టర్ ఆవిష్కరణ



నాతవరం : వైయస్సార్ వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకం పోస్టర్లను నాతవరం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఇ వెంటరమణ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ పథకం పగటి పూట రైతులకు నాణ్యమైన 9 గంటల విద్యుత్ సరఫరా చేయడానికి ఉద్దేశించ బడిందన్నారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ వినియోగదారులకు మీటర్లు ఏర్పాటు చేసి వినియోగాన్ని లెక్కించి వినియోగానికి అయ్యే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తుందన్నారు. తద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలకు బదిలీ చేయబడుతుందన్నారు. ప్రతీ వ్యవసాయ వినియోగదారుడు ప్రభుత్వం నుండి ఎంత మేర లబ్ధిపొందుతున్నారో తెలుసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. నాణ్యమైన 9 గంటల సరఫరా జరుగుతుందో లేదో తెలుసుకోవడానికి వీలౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ మణిబాబు, లైన్‌మెన్ సిహెచ్.రాజుబాబు పాల్గొన్నారు.

# కాకినాడ - సామర్లకోట రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా




కాకినాడ : కాకినాడ - సామర్లకోట రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ సిఐటియు, ట్రాన్స్ పోర్ట్ సంఘాల ఆధ్వర్యంలో ప్రతాప్ నగర్ బ్రిడ్జి వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ కాకినాడ లాకులు నుండి సామర్లకోట మీదుగా వేమగిరి వరకు గల కెనాల్ రోడ్ 68 కి.మీ. విస్తరణ, నిర్మాణ పనులకు సుమారు రూ198 కోట్ల టెండర్ పిలవడం జరిగిందన్నారు. ట్రాన్స్ ట్రాయ్ అనే కంపెనీ టెండర్ దక్కించుకుని రూ.40 కోట్లు కూడా గత ప్రభుత్వ హయాంలో అడ్వాన్స్ కూడా తీసుకున్నారన్నారు.అయితే రోడ్డు ప్రక్క నివాసాల తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసారని, కెనాల్ రోడ్డులో భూసేకరణ కొరకు కొంత ఖర్చు చేసారని తెలిపారు.2015లో పనులు ప్రారంభించి 2019కి పూర్తి చేయాల్సి ఉందన్నారు.కాని పనులు ప్రారంభం కాకుండానే టెండర్ గడువు ముగిసి పోయిందన్నారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినా రోడ్డు మరింత అస్తవ్యస్తంగా మారింది తప్ప పనులు జరగలేదన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వచ్చే రోగుల ప్రాణాలు ఈ రోడ్డులో ముందుగానే గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రోడ్ ప్రమాదాలు విపరీతంగా జరిగాయన్నారు. ఈ రోడ్డులో వాహన దారులు నానాయాతనలు పడుతున్నారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు నిరంతరం ఈ రోడ్డుపై ప్రయాణాలు చేస్తున్నా రోడ్డు నిర్మాణం ఎందుకు జరగడం లేదో తెలపాన్నారు.తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.ట్రాన్స్ పోర్ట్ కన్వీనర్ కె.సత్తిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా 27శాతంవాహనాలుపెరుగుతున్నట్లు 2017లో ఒక నివేదిక వచ్చిందన్నారు.దానివల్ల ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో టాక్స్ వసూలు అవుతుందని , ఆ సొమ్ముతో వాహనదారులసౌకర్యంకొరకురోడ్డులువిస్తరణ,నిర్వహణచేపట్టాలన్నారు. టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు పి.రమేష్, ఆటో యూనియన్ నాయకులు రాంబాబు, పురుషోత్తముడు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఈ రోడ్డులో ప్రయాణం చేసినప్పుడు మార్గ మధ్యలోనే ప్రసవాలు జరిగిన పరిస్థితులు ఉన్నాయన్నారు.సర్వీస్ వాహనాల డ్రైవర్లకు వచ్చే ఆదాయం కన్నా ఈ రోడ్డు గోతుల వల్ల వాహన రిపేర్లకు ఎక్కువ ఖర్చు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారులు స్పందించి కాకినాడ, సామర్లకోట రోడ్ నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకట రమణ, సత్యనారాయణ, జై భీం ఆటో యూనియన్ నాయకులు లక్ష్మణరావు, రమేష్, రాంబాబు, రాజు, వీరబాబు, కుమార్ లతో పాటు జమాతే ఇస్లామీ హింద్ రేపూరు శాఖ తరపున ఇబ్రహీం, అహ్మద్ లు పాల్గొని మద్దతు ప్రకటించారు..

# 13న పెన్షన్ అదాలత్

శ్రీకాకుళం : శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాలా పింఛనుదారులు యొక్క సమస్యల పరిష్కారానికై అక్టోబర్ 13న పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పర్యవేక్షకులు వై.యస్.నర్సింగరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. అక్టోబర్ 13న ఉదయం 11.00 గం.లకు సూపరింటెండెంట్ వారి కార్యాలయం, ఓల్డ్ నవత బిల్డింగ్ పైన న్యూకాలనీ, శ్రీకాకుళం - 532001 నందు సూపరింటెండెంట్ వారిచే పెన్షన్ అదాలత్ నిర్వహించబడునని ఆ ప్రకటనలో తెలిపారు. తపాలా పింఛను సర్వీసులకు సంబంధించిన ఫిర్యాదులు ఈ అదాలత్ నందు చర్చించబడునని, కావున తపాల పింఛనుదారులు తమ సమస్యలను, ఫిర్యాదులను అక్టోబర్ 5లోగా '' పెన్షన్ అదాలత్ '' అను శీర్షికతో " వై.ఎస్. నరసింగరావు సూపరింటెండెంట్, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ , శ్రీకాకుళం 532001 " అను చిరునామాకు పంపవలసినదిగా కోరారు. గడువు తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఫిర్యాదుదారులు వ్యక్తిగతముగా కూడా అదాలత్ నకు హాజరుకావచ్చునని తెలియజేశారు.

# జనరల్ నర్సింగ్, మిడ్ వైఫర్ సంస్థలు ప్రవేశాలు ప్రారంభం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం.అనురాధ

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వంచే గుర్తింపు పొందిన జనరల్ నర్సింగ్ మరియు మిడ్ వైఫరి సంస్థల యందు ప్రవేశాల కొరకు (3 ½ సంవత్సరాల జి.ఎన్.యం కోర్స్) ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.యం.అనురాధ తెలిపారు.

ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. అడ్మిషన్లు పొందే అభ్యర్థులు డిసెంబర్ 31 నాటికి 17 నుండి 35 సం.రంల లోపు వారై ఉండాలని, ఏదైనా గుర్తింపు పొందిన బోర్డ్ నుండి 10౦2 ( ఇంటర్మీడియట్ ) పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని స్పష్టం చేసారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ దరఖాస్తులను అక్టోబర్ 15లోగా పొంది, డి.డి.ఓ కోడ్ - 27000902022 రూ.500/-ల సిటిజన్ చలానా చెల్లించి http://cfms.ap.gov.in వెబ్ సైట్ నందు అభ్యర్థుల వివరములను పూరించాలన్నారు. అప్ లోడ్ చేసిన దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని అవసరమైన ధ్రువ పత్రములు ( నఖలు) జతపరచి అక్టోబర్ 20 సాయంత్రం 5.00 గం.ల లోగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి వారి కార్యాలయము, శ్రీకాకుళం వారికి అందజేయాలని ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కొరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి వారి కార్యాలయం శ్రీకాకుళం నందు సంప్రందించవచ్చని, మరిన్ని వివరముల కొరకు http://dme.ap.nic.in వెబ్ సైట్ ను సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

# విపత్తు హెచ్చరికలు జారీ చేసిన టెక్సాస్

## నీటిలో మెదడును తినే అమీబా

వాషింగ్టన్/టెక్సాస్: కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తోంది. అత్యధిక కేసులతో అగ్రరాజ్యం అమెరికా కకావికలమై పోతుంది. పుండు మీద కారం చల్లినట్లు ఇప్పుడు మరో కొత్త సమస్య వెలుగు చూసింది. మెదడుకు ఘోరమైన నష్టం కలిగించే.. సరిగా చెప్పాలంటే మెదడును తినే అమీబాను ఒకదాన్ని స్థానిక నీటి సరఫరా వ్యవస్థలో గుర్తించారు టెక్సాస్ అధికారులు. ఈ అమీబా కారణంగా ఇప్పటికే ఓ ఆరేళ్ల బాలుడు మరణించడంతో ఇక్కడి ప్రభుత్వం విపత్తు ప్రకటనను జారీ చేసింది. జాక్సన్ సరస్సులో నీటిని పరీక్షించిన తర్వాత దానిలో మెదడును తినే అమీబా చేరినట్లు సీడీసీ నిపుణులు వెల్లడించారు. వివరాలు.. ఆరేళ్ల జోసియా మైక్ ఇంటైర్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యి మరణించాడు. అతడిని పరీక్షించిన వైద్యులు జోసియా తలలో అరుదైన మెదడును తినే అమీబాను గుర్తించారు. దీని కారణంగానే అతడు మరణించినట్లు వెల్లడించిన వైద్యులు మూలాలను కనుగొనే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో జాక్సన్ సరస్సులో ఈ అమీబా బయటపడింది. జోసియా ఈ నీటితో ఆడటం లేదా తాగడం చేసినప్పుడు అమీబా తలలోకి చేరి..

మరణానికి దారి తీసిందని వెల్లడించారు వైద్యులు. నీరు తాగినప్పుడు అమీబా ముక్కు నుంచి మెదడులోకి వెళ్లి క్రమంగా తినడం ప్రారంభిస్తుందని తెలిపారు. దీనికి సరైన సమయంలో చికిత్స అందించకపోతే మరణం తప్పదని హెచ్చరించారు. దాతో అధికారులు ప్రజలు ఎవరూ కూడా టాప్ వాటర్ తాగొద్దని, వంట చేయవద్దని హెచ్చరికలు జారీ చేశారు. స్నానం ఇతర అవసరాలకు నీటిని వాడాలంటే కాసేపు కుళాయిలను ఒపెన్ చేసి ఉంచాలని సూచించారు. అత్యవసరమైతే బాగా వేడి చేసిన తర్వాతే తాగడానికి వాడాలని సూచించారు. ప్రస్తుతం ఇక్కడ క్లోరినేషన్ జరుగుతుది. నీటిని ఇష్టపడే అమీబా తరచుగా వెచ్చని సరస్సులు, నదులు, హాస్ట్ స్ప్రింగ్‌లలో కనిపిస్తుంది అన్నారు అధికారులు. ఈ ప్రదేశాలలో ఈత కొట్టేటప్పుడు ప్రజలు సాధార ణంగా వ్యాధి బారిన పడతారు.

# విధులకు హాజరైన ఎస్పీ, ఏఎస్పీలకు ఘనస్వాగతం



కాకినాడ : కోవిడ్ వైరస్ సోకి చికిత్స పొంది సంపూర్ణంగా కోలుకొని నెగిటివ్ రిపోర్ట్ వచ్చిన అనంతరం మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు విధులకు హాజరైన తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.కుమార్‌లకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని అధికారులు,సిబ్బంది, అదే విధంగా జిల్లాలోని పోలీసు అధికారులు,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.కోవిడ్‌ను జయించి విధులకు హాజరు అయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధులకు హాజరైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. వేదమంత్రాలతో, పూల వర్షం కురిపిస్తూ హర్షధ్వానాలమధ్య స్వాగతం పలికారు.ఈ స్వాగత కార్యక్రమానికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ గరుడ్ సుమిత్, రంపచోడవరం ఏఎస్పీ జి.బిందు మాధవ్,ఎస్బీ డీఎస్పీలు ఎం. అంబికా ప్రసాద్, ఎస్.మురళీమోహన్, సిసిఎస్ డిఎస్పీ వి.భీమారావు, పెద్దాపురం డీఎస్పీ అరిటాకుల శ్రీనివాస రావు, అమలాపురం డీఎస్పీ.షేక్ మాసుం భాష,ఏఆర్ డీఎస్పీ ఎస్వి.అప్పారావు, జిల్లా పోలీసు కార్యాలయ సూపరింటెండెంట్‌లు,కార్యాలయ సిబ్బంది,పోలీసు కార్యాలయ అన్ని విభాగాల పోలీసు అధికారులు సిబ్బంది, పోలీసు అధికారుల సంఘం ప్రెసిడెంట్ పి.సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల కమిటీ సమావేశం



అన్నవరం/శంఖవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి సీతాయమ్మ సత్రం నందు బీజేపీ మండల కమిటీ మీటింగ్ శంఖవరం బీజేపీ మండల అధ్యక్షులు పడాల నాగు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెదిరెడ్డి రవికిరణ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీలు మారినా ప్రభుత్వాలు మారినా నాయకులు మారినా మైనింగ్ మాఫియా యథేచ్ఛగా సాగిపోతోందని చంద్రబాబునాయుడు 2013లో ప్రత్తిపాడు పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలో జరుగుతున్న మైనింగ్ మాఫియాపై తాము అధికారంలోకి వస్తే ఉక్కుపాదంతో అణిచి వేస్తామని బీరాలు పలికి తీరా 2014లో అధికారంలోకి వచ్చాక మైనింగ్ మాఫియా మునిపటికన్నా అధికంగా జరిగిందని, 2018 లో జగన్మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా కత్తిపూడి లోనే ప్రజలకి మైనింగ్ మాఫియా పీచమనుస్థానని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా మైనింగ్ మాఫియా ఏ మాత్రం తగ్గలేదు సరికదా లాక్డౌన్ సమయంలో కూడా కరోనా సమయంలో కూడా వందలాది లారీలు తరలి పోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో దళితులపై దేవాలయాలపై దాడులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయిని నియంత్రించాల్సిన ప్రభుత్వం నెపాన్ని ప్రతిపక్షాలపై నెట్టి చేతులు దులుపుకుని రాజకీయం చేయాలని చూస్తున్నారే గానీ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయటం లేదని అన్నారు. అన్నవరం దేవస్థానంలో అన్యాయంగా ఒక దళిత మహిళ ఉద్యోగాన్ని తీసేశారని ఆవిడకి తిరిగి ఉద్యోగం ఇవ్వమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఈవో కీ చెప్పినా ఇప్పటికీ ఉద్యోగం ఇవ్వకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు.

## గంగాలమ్మ దేవి విగ్రహం ను క్రిందకు తోసివేసిన కేసులో

# ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మెరక చామవరం గ్రామం నుండి పల్లపు చామవరం పోవు రోడ్ లో గుర్రప్ప చెరువు డ్యామ్ నీరు పారుదల వద్ద 2020 సంవత్సరం జనవరి నెలలో మెరక చామవరం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు పామర్తి అచ్చిరాజు మరియు కొందరు ఊరి చివరిన ఉన్న 50 ఎకరాల చెరువులో సిమెంట్ తూరలు మీద గంగాదేవి విగ్రహాన్ని పెట్టినారు.

ది 24-9-2020 వ తేదీన రాత్రి సమయంలో గంగాదేవి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు నీటిలోకి తోసివేసినారు. ది 25-09-2020 వ తేదీన ఉదయం మెరక చామవారానికి చెందిన రాసంశెట్టి స్వామి అనువారు అన్నవరం స్టేషనుకు వచ్చి పిర్యాదు చేయగా దానిపై అన్నవరం పోలీస్ స్టేషనFIR NO 331/20 U /S 427,295 IPC కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేపట్టినారు.క్లూస్ టీం సహాయంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి , గ్రామస్తుల సహాయంతో విగ్రహాన్ని యధాస్థితిలో పెట్టినారు.ఇటీవల కాలంలో రాష్ట్రము లో మరియు జిల్లా లోనూ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా జరిగిన సంఘటనల పై తూర్పు గోదావరి జిల్లా %ూ% శ్రీ అద్నాన్ నయీమ్ అస్మి ఐ. పి.ఎస్. గారి దిశా నిర్దేశం తో పెద్దాపురం ఎస్.డి.పి.వో అరిటాకుల శ్రీనివాసరావు గారు మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రాంబాబు గారి పర్యవేక్షణలో ఎస్సై రవి కుమార్ మరియు సిబ్బంది తో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఈ కేసు ను దర్యాప్తు చేయడం జరిగింది.

పై కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టగా హంసవరం గ్రామానికి చెందిన బొబ్బరాల అమర్ బాబు S/O సింహాచలం వయసు 25 సం . మరియూ పిట్టా శ్రీను S /o దాసు, వయసు 24 సం . అను పల్లపు చామవరం గ్రామానికి చెందిన ఇద్దరు 9 వ తరగతి వరకు కలిసి చదువుకున్నారు.వీరిద్దరూ ప్రస్తుతం ఖాళీగా ఇంటి వద్దనే ఉంటూ మద్యానికి బానిసైనారు.బొబ్బరాల. అమర్ బాబు మెరక చామవరం గ్రామానికి చెందిన పెళ్ళైన మహిళను ప్రేమిస్తున్నాను అని తరచూ ఆమెను ఫోన్ చేసి వేధించడం తో ఆ విషయం పై అన్నవరం పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా ఆమె తరుపున మెరక చామవరం గ్రామానికి చెందిన గ్రామ పెద్ద ఐన పామర్తి అచ్చి రాజు ఆ మహిళకి సపోర్ట్ గా పోలీస్ స్టేషన్ కు వచ్చి అమర్ బాబు ను మందలించి, ఇకపై సదరు మహిళ జోలికి వెళ్లకుండా చేసి పెద్దలు రాజీ చేసినారు. అప్పటి నుండి అమర్ బాబు సదరు మహిళకు ఫోన్ చేయడం కానీ వేధించడం కానీ జరగలేదు, కానీ తనపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మహిళకు సహాయం చేసిన అచ్చిరాజు పై అమర్ బాబు కోపం పెంచుకున్నాడు. ఇదిలా ఉండగా 24.09.2020 తేదీ రాత్రి , బొబ్బరాల అమర్ బాబు,పిట్టా శ్రీను ఇద్దరు కలిసి సారా ను కొనుక్కొని, గుర్రప్ప చెరువు వద్ద త్రాగిన తరువాత అమర్ బాబు కి అతను ప్రేమిచిన అమ్మాయి గుర్తుకు వచ్చి అతని ప్రేమ కథ , పిట్టా శ్రీను కి చెప్పినాడు. అలాగే అచ్చిరాజు ఆమెతో అతని పై కేసు పెట్టించాడు అని అతన్ని తిట్టుకుంటూ అక్కడ ఉన్న గుర్రప్ప చెరువు దగ్గర ఉన్న గంగాదేవి విగ్రహాన్ని చూసి అది అచ్చిరాజు కేసు పెట్టించాడు అని, అతని మీద కోపం తో పిట్టా శ్రీను ను తనతో రమ్మని కాలువ లోకి దిగి ఇద్దరు గంగాదేవి విగ్రహం వద్దకు వెళ్లి అక్కడ అమర్ బాబు గంగాలమ్మ దేవి విగ్రహాన్ని పిట్టా శ్రీను సహాయం తో నీటి లోనికి నెట్టి వేసాడు. ఆరోజు నుండి వారిద్దరూ పరారీ లో ఉన్నారు.ది . 29- 9-2020 వ తేదీ న మధ్యాహ్నం 1 గంట కు కత్తిపూడి లో నెల్లిపూడి గ్రామ వెళ్లే రోడ్ లో షాప్ వద్ద అన్నవరం ఎస్సై మధ్యవర్తుల సమక్షములో వారిని అరెస్ట్ చేసినారు మరియు వారు చేసిన నేరము ను ఒప్పుకున్నారు. వారిని ప్రత్తిపాడు కోర్ట్ లో హాజరు పరచనున్నారు.

ఇది కేవలం అచ్చి రాజు పై ఉన్న కోపం తో త్రాగిన మైకం లో చేసిన పని మాత్రమే. ఈ నేరానికి ఏ మతోన్మాద శక్తులు తో గాని , ఇతర సంస్థల తో గాని మరియు ఏ రాజకీయ పార్టీ లతో గాని ఏవిధమైన సంబంధం లేదు. ఇది పథకం ప్రకారం జరిగిన సంఘటన కాదు. ఇటువంటి సంఘటనల పై వచ్చే పుకార్లు నమ్మ వద్దని ప్రజలందిరికి విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే తగిన నాణ్యత గల సిసి కెమెరా లను ఏర్పాటు చేసుకొనవల్సినదిగా అన్ని మత సంస్థలు వారికీ పెద్ద వ్యాపార సంస్థలు వారికీ మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాము.అంతేకాకుండా ఈవిధమైన దుశ్చర్యలు చేసినచో వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దాపురం డి.ఎస్.పి. అరిటాకుల.శ్రీనివాసరావు తెలియజేసినారు.

# స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

## 51వ వార్డులో పర్యటించిన కె.కె.రాజు



మాధవధార: స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని విశాఖ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అధికారులను కోరారు. మంగళవారం స్థానిక సమస్యల గుర్తింపు లో భాగంగా 51వార్డు అంబేడ్కర్ నగర్-1,2,3 మరియు కళింగ నగర్లో జీవీఎంసీ అధికారులతో కలిసి పర్యటించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అన్ని సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి డిసెంబర్ నెలలోనే జీవీఎంసీ అధికారులకు ఆదేశించారని పేర్కొన్నారు. 1200కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారని అందులో భాగంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15నెలల కాలంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలతో మమేకమై త్వరగతిన సమస్యలు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 15నెలల కాలంలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో డ్రైనేజీలు, కాల్వర్టులు, రోడ్లుకు సంబంధించి అనేక పనులు పూర్తి చేశామని ముందు ముందు కూడా మిగిలిన పనులు పూర్తి చేస్తామని అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు కేటాయించి వై.యస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్-4 కమిషనర్ సింహాచలం ,51వార్డు వైకాపా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# నేటి నుంచి తెరుచుకోనున్న మధురవాడ శిల్పారామం



మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధిలో గల సిలపరమం నేటి నుండి తెరుచుకోనుందని పరిపాలన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధించిన లాక్ డౌన్ కారణంగా మార్చ్ నుండి మూతపడిన పర్యాటక కేంద్రం బుధవారం నుండి తెరుచుకోనుందని తెలిపారు, కోవిడ్ నిబంధనలు అనుసరించి సందర్శకులను అనుమతిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# భారానికి, అధికారానికి తేడా వాళ్ళకు తెలియదా?

### వైఎస్సార్ సీపీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



అమరావతి : వైఎస్సార్ సీపీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడిపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీసీల పట్ల బాబు చూపిస్తున్న కపట ప్రేమను విజయసాయిరెడ్డి ఎండగట్టారు. ఈ మేరకు ట్విటర్‌లో స్పందించిన ఆయన..'చంద్రబాబు.. బీసీలు నీ కంటికి మరీ అంత అమాయకంగా కనిపిస్తున్నారా అధికారం ఉన్నప్పుడు బీసీలను ఆమడ దూరంలో పెట్టిన నీవు.. ఇప్పుడు భూస్థాపితమైన పార్టీని మోయమని చెప్పడం ఏం న్యాయం అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు నీవు చేసిన అన్యాయం ఇంకా సరిపోలేదనా లేక భారానికి, అధికారానికి తేడా వాళ్ళకు తెలియదనా' అని ప్రశ్నించారు.

అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు. వైఎస్సార్ చేయుత కింద లబ్ధి పొందిన మహిళల చేత 11,270 రిటైల్ అవుట్‌లెట్లు ప్రారభించినట్లు తెలిపారు. మొదటి దశలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం జిల్లాల్లో అమూల్ సహకారంతో త్వరలో పాల సేకరణ కేంద్రాలు ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా లబ్ధి దారులు స్వయం ఉపాధి పొందనున్నట్లు పేర్కొన్నారు.

## రేపిస్టులను వెంటనే ఉరితీయాలి : కేజ్రీవాల్

ఢిల్లీ: యూపీలోని హాథ్రస్ జిల్లాలో(దేశ రాజధానికి 200 కిలోమీటర్ల దూరంలో) జరిగిన దారుణ అత్యాచార ఘటనపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. ఆ అమానవీయ ఘటన పట్ల దేశంతో పాటు ప్రభుత్వాలు సైతం ఎంతో సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. ఇందుకు కారకులైన వారిని వెంటనే ఉరి తీయాలని డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన ట్విటర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 'బాధితురాలి మరణం దేశానికి, సమాజానికి, ప్రభుత్వాలకి సిగ్గుచేటు. దేశంలో చాలా మంది మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు.. మనం వారిని కాపాడుకోలేక పోవడం ఎంతో బాధాకరమైన విషయం. ఈ ఘటనకు కారకులైన ఎవరైనా సరే వారిని వీలైనంత త్వరగా ఉరితీయాలి' అని కేజ్రీవాల్ డిమాండు చేశారు.

### నగరంలో రహదారుల మాస్టర్ ప్లాన్ ప్రాంతాలను

# పరిశీలించిన కమిషనర్

### డా. జి. సృజన



విశాఖపట్నం : జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన, జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులతో కలసి నగరంలోని పలు ప్రాంతాలలో రహదారుల మాష్టరు ప్లాన్ ల ను పరిశీలించి వాటిని అభివృద్ధి చేయాడానికి గల అవకాశాలను పరిశీలించాలని సి.సి.పి. విద్యుల్లతను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.సి.పి. విద్యుల్లత, ఆయా జోన్ల ఏ.సి.పి. లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వసూలుపై 2,3 రోజుల్లో నిర్ణయం

### మారటోరియం కింద చెల్లించని ఈఎంఐలపై సుప్రీంకోర్టుకు ప్రభుత్వ వెల్లడి

### అక్టోబరు 5న తదుపరి విచారణ

ఢిల్లీ: మారటోరియం సమయంలో చెల్లింపులు జరగని నెలవారీ కిస్తీ (ఈఎంఐ)లపై వడ్డీ వసూలు చేయాలా, వద్దా అనే నిర్ణయాన్ని 2-3 రోజుల్లో తీసుకుంటామని సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తెలియజేసింది. 'మీ నిర్ణయమేమిటో రికార్డు చేసి.. వడ్డీ చెల్లింపు అంశంపై పిటిషన్లు దాఖలు చేసిన వాళ్లందరికీ అఫిడవిట్‌లు పంపించాల'ని ప్రభుత్వానికి కోర్టు సూచించింది. ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి పరిశీలన చేస్తున్నామని.. నిర్ణయం ఖరారు చివరి దశకు వచ్చేసిందని సుప్రీంకోర్టుకు ప్రభుత్వం వెల్లడించింది. వివిధ పరిశ్రమలు, వాణిజ్య సంఘాలు, వ్యక్తులు వేసిన వివిధ పిటిషన్లపై విచారణను అక్టోబరు 5న నిర్వహిస్తామని జస్టిస్ అశోక్ భూషణ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. 'వడ్డీ చెల్లింపు అంశాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తోందంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలియజేశారు. దీనిపై నిర్ణయం తీసుకున్న తర్వాత, ఆ వివరాలతో పాటు అఫిడవిట్ సమర్పిస్తారని తెలిపారు. అక్టోబరు 1 కల్లా అఫిడవిట్‌ను ఇ-మెయిల్ ద్వారా పంపిస్తారని చెప్పారు. దీనిపై తదుపరి విచారణ అక్టోబరు 5న జరుగుతుంద'ని జస్టిస్ ఆర్.సుభాష్ రెడ్డి, ఎం.ఆర్.షా సభ్యులుగా ఉన్న సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.




విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం కొనసాగుతోంది. మంగళవారం పోర్ట్ పరిపాలనా భవనంలో నిర్మించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో పోర్ట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోర్ట్ డెప్యూటీ లా అధికారి బాపిరాజు, సీనియర్ పి.ఓ. సాంబమూర్తి లు ఉద్యోగుల చేత స్వచ్ఛత ప్రమాణం చేయించారు. అనంతరం పరిపాలనా భవనం లోని పలు విభాగాల్లో స్వచ్ఛ భారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రంగా చేశారు. ఈ కార్యక్రమాన్ని పోర్ట్ సంక్షేమ అధికారి సౌమ్య పర్యవేక్షించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ పై దృష్టి సారించండి

### - జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలో ఉన్న అన్ని వార్డులలో స్వచ్ఛ సర్వేక్షణ్ ను ప్రజారోగ్య సిబ్బంది దృష్టి సారించాలని జివిఎం సి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు ఆదేశించారు. మంగళవారం జివిఎం సి సమావేశం మందిరంలో సి.ఎం.ఓ.హెచ్., ఏ.ఎం.ఓ.హెచ్. లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ 2021 నాటికి స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యంగా ఇప్పటి నుండే పనిచేయాలని ఆదేశించారు. సచివాలయాలలో పెండింగు ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ సెక్రటరీల సమన్వయంతో ప్రతీ వీధిని శుభ్రంగా ఉండేట్లు పని చేయించాలన్నారు. ప్రతీ ఇంటి నుండి తడి-పొడి చెత్త సేకరణతో పాటు తరలింపు ప్రక్రియపై శ్రద్ధ చూపాలన్నారు. డస్ట్ బిన్ లు శుభ్రంగా ఉంచాలని, కొన్ని చోట్లు డస్ట్ బిన్ లు రిపేర్ అయినందున వాటిని వెంటనే గుర్తించి రిపేరు చేయించాలని ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు మార్చాలని సంబందిత ఇంజినీరు అధికారులను ఆదేశించారు. కమర్షియల్, అపార్ట్మెంట్లలలో యూజర్ చార్జీలు వసూలు చేయాలన్నారు. కాలువలలో చెత్త పేరుకుపోకుండా చూడాలని పెద్ద కాలువలు ఉన్నచోటు ఇంజినీరింగ్ అధికారులతో కలసి పనిచేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ భాగంగా ఆన్ సైట్ కంపోస్టింగ్ 10% లక్ష్యంగా ఉండేలా పనిచేయాలని ఆదేశించారు. నైట్ స్వీపింగ్ సరిగా జరగలేదని ప్రతీ రోజూ ఒక అధికారి పర్యవేక్షణలో నైట్ స్వీపింగ్ జరిగేటట్లు ఉండాలన్నారు. సెంటర్ డివైడర్లో మట్టి ఎక్కువుగా ఉన్నందున, వీటిని రోడ్డు స్వీపింగు మిషన్ తో క్లీనింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సి.ఎం.ఓ.హెచ్. డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, నగరంలో ఉన్న దుఖాణాల నుండి ట్రేడ్ లైసెన్సు ఫీజులను నూరుకు నూరు శాతం వసూలు చేయాలని కొత్త దుఖాణాలను పరిశీలించి ట్రేడ్ లైసెన్సులు తప్పని సరిగా విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.ఓ.హెచ్. లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో పండించే ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

- ధాన్యం విక్రయించేందుకు రైతులు ఆన్‌లైన్ లో తమ పేరు నమోదు చేయాలి
- రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలి
- నవంబరు 15 నుండి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

### అధికారుల సమావేశంలో వెల్లడించిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



విశాఖపట్నం : ఖరీఫ్ లో పండించే ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2020-21కు సంబంధించి ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట పండించే గ్రామాల జాబితా సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులను ఆదేశించారు. రైతులు తాము పండించే పంటను విక్రయించేందుకు తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకుంటే ఏ ఏ తేదీలలో ధాన్యం కొనుగోలుకు వస్తారో తెలియజేస్తారన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి విధి విధానాలపై అధికారులతో చర్చించారు. రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. వెలుగు సిబ్బంది, పిఎసిఎస్ గ్రూపులు వెళ్లి నాణ్యత, రికార్డ్స్, ప్రతీ రోజు రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో టంటం వేయించాలని, గ్రామాలు, రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి బేనర్లు పెట్టాలని, పాంప్లేట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. నవంబరు 15వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు చేయనున్న సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు.

రైస్ మిల్లులు సిద్ధంగా ఉంచాలని డిఎస్ఓ రూరల్ శివ ప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డి.ఎం. పి. వెంకటరావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లీలావతి, గ్రామీణ పౌర సరఫరాల అధికారి శివప్రసాద్, వ్యవసాయ శాఖ ఎడి కాళేశ్వరరావు, రవాణా శాఖ అధికారులు, డిఆర్డిఎ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్కూళ్ల పునఃప్రారంభం వాయిదా

### మంత్రి ఆదిమూలపు సురేష్

తాడేపల్లి : అక్టోబర్ 5న స్కూళ్ల తెరవాలని నిర్ణయించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా వాయిదా వేసినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నవంబర్ 2న స్కూళ్ల తెరవాలని నిర్ణయించామని పేర్కొన్నారు. అయినప్పటికీ అక్టోబర్ 5న పిల్లలకు 'జగనన్న విద్యా కానుక' కిట్లను ప్రభుత్వం అందజేయనుందని తెలిపారు. ఆ మేరకు అక్టోబర్ 5న జగనన్న విద్యా కానుక ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. వీలుంటే సీఎం వైఎస్ జగన్ ఏదైనా స్కూల్‌కు కూడా వెళ్తారని మంత్రి సురేష్ తెలిపారు.

# 'వాస్తవాలు తెలియకుండా లోకేష్ ట్వీట్లు'

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తాడేపల్లి: ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండి పడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సస్పెండ్ జడ్జి రామకృష్ణ సోదరుడిపై దాడి జరిగితే తమకు అంటగట్టాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. వాస్తవాలు తెలియకుండా లోకేష్ ట్వీట్లు చేస్తే, చంద్రబాబు ఆరోపణలు చేస్తారని దుయ్యబట్టారు. "జడ్జి సోదరుడిపై దాడి చేసింది టీడీపీకి చెందిన ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి అని తేలింది. ఇప్పుడు చంద్రబాబు ఏమి సమాధానం చెప్తారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనించాలి. రామకృష్ణ అనే వ్యక్తి వెనుక టీడీపీ ఉందని తెలిసిపోతోంది. ప్రతాప్ రెడ్డి వైసీపీ అని తేలితే నేను రాజకీయాలు మానుకుంటా. టీడీపీకి దళితులు, మైనారిటిలపై గౌరవం లేదు. అధికారం పోయేసరికి వారిపై చం?ద్రబాబుకు ప్రేమ పుట్టింది' అని మంత్రి పెద్దిరెడ్డి మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్ ప్రారంభించిన 'వైఎస్సార్ జలకళ' పథకం ద్వారా 2 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. 'పాదయాత్ర సమయంలో సీఎం జగన్ కరువుతో అల్లాడుతున్న ప్రాంతాలను గమనించారు. అన్ని జిల్లాల్లోనూ మెట్ట ప్రాంతాలు ఉన్నాయి. ఆనాడే అన్ని ప్రాంతాలకు నీరు అందించాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు. సాగునీరందని భూములకు రూ. 2340 కోట్లతో బోర్లు వేయాలనుకున్నారు. కానీ అప్పటికప్పుడు మరో రూ.1600 కోట్లతో మోటార్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.164 నియోజకవర్గాల్లో ఒక్కో రిగ్ అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రతి ఒక్క రైతు వైఎస్ జగన్ నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com